S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సంపుటి: 19 | సంచిక: 56 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 7 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

విలేకరులు కావలెను


ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



## హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

- హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట

02



## పురుషుడిపై లైంగిక దాడి

- మత్తు మందు ఇచ్చి మహిళా అఘాయిత్యం
- మహారాష్ట్రలో ఘటన

02



## ఉగ్రవాదుల చెరలో భువనగిరి యువకుడు

- ఆఫ్రికాలోని మాలిలో ఘటన

02



# దోచుకున్నది చాలదా!

## మళ్లీ దోచుకుందామనా?

- గతంలో ఎవరినైనా దగ్గరకు రానిచ్చావా కేసీఆర్?
- ఇప్పుడేమో సర్పంచ్‌లు, వార్డు మెంబర్లపై ప్రేమ
- బీఆర్ఎస్‌కు అతి పెద్ద శత్రువు కేటీఆర్
- కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండకు నీరందిస్తాం
- దేవరకొండ సభలో సీఎం రేవంత్

"జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌ను బండకేసి కొట్టారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్‌కు మీ కొడుకు కేటీఆరే గుదిబండ అని.. కేటీఆర్ ఉన్నంత కాలం బీఆర్ఎస్‌ను బొందపెడుతూనే ఉంటారని కేసీఆర్‌ను ఉద్దేశించి సీఎం అన్నారు. దేవరకొండ బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్.. ఇద్దరు సర్పంచులను, వార్డు మెంబర్లను కేసీఆర్ పిలిపించుకుని మాట్లాడారని.. గతంలో కేసీఆర్ ఎవరితోనైనా మాట్లాడేవారా అని ప్రశ్నించారు. మళ్లీ మనదే రాజ్యం అంటున్నారని, ఇప్పటిదాకా దోచుకున్నది చాలలేదా కెసిఆర్ అని విమర్శించారు. పదేళ్లలో గడీలు కట్టుకుని ప్రజలకు దూరంగా ఉన్నారని మండిపడ్డారు."

**నల్లగొండ, డిసెంబరు 6:** పదేళ్లలో గడీలు కట్టుకుని ప్రజలకు కేసీఆర్ దూరంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాప్రతినిధులకు కూడా అపాయింట్ మెంట్ ఇవ్వని కేసీఆర్.. ఇపుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను పిలిచి మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఒకప్పుడు కేసీఆర్ ఎంతో ఘనంగా బతికారని.. వాళ్ల ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్ మెంట్ ఇచ్చేవాడు కాదన్నారు.. మంత్రులను గేట్ దగ్గరి నుంచే పంపించేవారని చెప్పారు. పదేండ్లలో కేసీఆర్ ఎవరికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని.. ఇందిరమ్మ ఇండ్ల కోసం 22500 కోట్ల ఖర్చుచేస్తున్నామని తెలిపారు. 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇవ్వడంతో పేదల ఇంట్లో వెలుగులు నిండాయన్నారు. పేదవాళ్ల పట్ల కేసీఆర్‌కు అభిమానం లేదన్నారు.

మిగతా 2 లో



హైదరాబాద్‌లో ఇండియన్ సూపర్ క్రాస్ రేసింగ్ లీగ్ సీజన్ 2 ప్రారంభోత్సవ కార్యక్రమం జరగగా ఈ ఈవెంట్‌కి బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ హాజరయ్యారు. ఈ ఈవెంట్‌కి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయి సల్మాన్‌ఖాన్‌తో కూర్చొని వీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి - సల్మాన్‌ఖాన్‌తో ఉన్న ఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

## రూ.1000 కోట్లతో ఓయూ అభివృద్ధి

- అధికారులతో సీఎం సమీక్ష

02

## భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్షిస్తాం
- 8న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- వెల్లడించిన మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు



**హైదరాబాద్, డిసెంబరు 6:** గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్‌కు సంబంధించిన సమ్మిట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రానికి కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సమ్మిట్ ఉపయోగ పడుతుందన్నారు. గ్లోబల్ సమిట్.. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించింది, మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గ్లోబల్ సమిట్ వివరాలను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

మిగతా 2 లో

## సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా పంపిణీ!

- కీలక నిర్ణయం దిశగా తెలంగాణ ప్రభుత్వం!
- సాగు లెక్కల కోసం ప్రత్యేక యాప్ అభివృద్ధి



03

## శాంతిభద్రతలపై రాజీలేదు



03

- శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు
- జగన్ మూలంగా మాఫియాలు తయారయ్యారు
- చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి :** శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా మాట్లాడే తీరు అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. శనివారం అమరావతి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి సీఎం చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో పలు కీలక అంశాలపై మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ముఖ్యమంత్రి చిట్‌చాట్ చేశారు. శ్రీవారి పరకామణి దొంగతనం వ్యవహారంపై జగన్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. పరకామణి దొంగతనం చిన్న దొంగతనం అంటూ జగన్ వ్యాఖ్యలు అందరినీ విస్తుగొలిపాయని చెప్పుకొచ్చారు. జగన్‌కు దేవుడన్నా లెక్కలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వేంకటేశ్వర స్వామి

మిగతా 5 లో



## విమానాల రద్దుపై సుప్రీంలో పిటిషన్

- మానవతా సంక్షోభం నెలకొందని పిల్
- తక్షణమే జోక్యం చేసుకోవాలని కోర్టుకు అభ్యర్థన

ఇండిగో విషయంలో తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ఇండిగో ఆల్ ప్యాసింజర్ అండ్ అనదర్' పేరుతో న్యాయవాది నరేంద్ర మిశ్రా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు.

04

## విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

- ఇక్కడి సామాజిక పరిస్థితులు వేరు కదా
- కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కేటీఆర్ పిలుపు

03



ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు.



## వివాహ వయస్సు రాకున్నా సహజీవనం చేయొచ్చు


రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు

04

## ముగిసిన పుతిన్ భారత పర్యటన

కీలక మలుపు తిప్పిన పుతిన్ రాక

రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటన ముగిసింది. శుక్రవారం రాష్ట్రపతి ఇచ్చిన విందుకు హాజరయ్యారు.అక్కడి నుంచి పుతిన్ నేరుగా విమానాశ్రయానికి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు.



04



# హిల్ట్ పాలసీపై స్టేకు నిరాకరణ

**హైకోర్టులో ప్రభుత్వానికి ఊరట**

**హైదరాబాద్, డిసెంబర్ 6:** హైదరాబాద్ నగరంలోని పారిశ్రామిక భూములను ఇతర అవసరాలకు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ (హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ లైఫ్‌స్టైల్ టౌన్‌షిప్) పాలసీపై మధ్యంతర ఉత్తర్వులు (స్టే) ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఇది కేవలం విధానపరమైన ప్రకటన మాత్రమేనని, ఇంకా ఎలాంటి చర్యలు ప్రారంభించలేదని అడ్వకేట్ జనరల్ (ఏజీ) సుదర్శన్ రెడ్డి కోర్టుకు వివరించడంతో ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిల్ట్ పాలసీపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. ప్రభుత్వం నవంబర్ 22న జారీ చేసిన జీవో 27 హెచ్ఎండీఏ చట్టానికి, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా ఉందని ఆరోపిస్తూ ప్రొఫెసర్ కె. పురుషోత్తంరెడ్డి, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ శ్యాంకోసీ, జస్టిస్ చలపతిరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్‌రెడ్డి వాదిస్తూ, పారిశ్రామిక భూములను నివాస, వాణిజ్య సముదాయాలకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై స్టే విధించకపోతే ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఈ వాదనలను తీవ్రంగా వ్యతిరేకించారు. హైదరాబాద్‌ను "గ్రీన్ సిటీ"గా మార్చే లక్ష్యంతోనే కాలుష్య పరిశ్రమలను నగరం వెలుపలికి తరలించేందుకు ఈ పాలసీని తెచ్చామని తెలిపారు. బాలానగర్, కూకట్‌పల్లి, కాటేదాన్ ప్రాంతాల్లో కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది కేవలం విధానపరమైన నిర్ణయమని, హెచ్ఎండీఏ చట్టం ప్రకారమే ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తామని, అందుకు ఇంకా సమయం ఉందని స్పష్టం చేశారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, మధ్యంతర ఉత్తర్వులకు నిరాకరిస్తూ విచారణను వాయిదా వేసింది.

# ఆదిలాబాద్ జిల్లాల కౌటాలలో పులి అడుగులు

**గుర్తించి అటవీ అధికారులకు సమాచారం**



**ఆదిలాబాద్, డిసెంబరు 6:** తెలంగాణ– మహారాష్ట్ర సరిహద్దులోని వార్ధా నదిలో పులి అడుగులను స్థానికులు గుర్తించారు. మండలంలోని తాటిపల్లి గ్రామ సమీపంలోని మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా థరూర్ గ్రామ సమీపంలోని వార్ధ నదిలో పులి అడుగులను స్థానికులు గుర్తించి మహారాష్ట్ర అటవీ అధికారులకు సమాచారం అందించారు. మహారాష్ట్ర అటవీ అధికారులు పులి అడుగులను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేశారు. అడుగులు వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడంతో స్పందించి కౌటాల సెక్షన్ అటవీ అధికారులు తులసీరాం, శ్రీదేవిలు వార్ధా నది పరిసరాలను పరిశీలించారు. తెలంగాణ వైపు పులి అడుగులు లేనప్పటికీ ప్రజలను అప్రమత్తం చేశారు. తాటిపల్లి గ్రామంలో చాటింపు వేయించారు.రైతుల చేన్లలో వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పులి అనవాళ్లు కనిపించినట్లయితే వెంటనే తమకు సమాచారం అందించాలని తెలిపారు.

# ఉగ్రవాదుల చెరలో భువనగిరి యువకుడు

**ఆఫ్రికాలోని మాలిలో ఘటన**

**హైదరాబాద్, డిసెంబర్ 6:** ఉపాధి కోసం ఆఫ్రికాలోని మాలి దేశానికి వెళ్లిన యాదాద్రి భువనగిరి జిల్లా యువకుడు ప్రవీణ్ ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. గత నెల 23న విధులు ముగించుకుని వస్తుండగా JNIM ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు కిడ్నాప్ చేశారు. దీంతో అతడి తల్లిదండ్రులు, గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.ఉపాధి కోసం జన్మనిచ్చిన తల్లిదండ్రులను, పుట్టిన ఊరును వదిలి విదేశాలకు వెళ్లిన ఓ యువకుడు ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లా బండసోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడిని ఆఫ్రికాలో ఉగ్రవాదులు కిడ్నాప్ చేశారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఆందోళనను సృష్టించింది. తమ బిడ్డ ఎలా ఉన్నాడోనని తల్లి మహేశ్వరి, తండ్రి జంగయ్య తల్లడిల్లుతున్నారు.వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన నల్లమాస జంగయ్య, మహేశ్వరి దంపతుల రెండో కుమారుడు ప్రవీణ్ ఉపాధి కోసం గతేడాది నవంబరులో ఒక బోర్‌వెల్ కంపెనీ తరఫున ఆఫ్రికాలోని మాలి దేశంలోని కోబ్రి ప్రాంతానికి వెళ్లారు. ఎంత పనిలో ఉన్నా.. ప్రవీణ్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల సమయంలో తప్పనిసరిగా తల్లిదండ్రులతో మాట్లాడేవాడు. గత నెల 22న చివరిసారిగా ఇంటికి కాల్ చేసిన ప్రవీణ్.. మరుసటి రోజు నుంచి ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ప్రవీణ్ కిడ్నాప్ అయిన విషయాన్ని బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు డిసెంబర్ 4 అతని తల్లిదండ్రులకు ఫోన్ చేసి ధ్రువీకరించారు. గత నెల 23న ప్రవీణ్ విధులు ముగించుకుని తాను ఉంటున్న గది వద్దకు వెళ్తుండగా.. జేఎన్ఐఎం (JNIM) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన దుండగులు అతడిని కిడ్నాప్ చేశారని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అంతకుముందు కూడా అదే ప్రాంతంలో ఆ సంస్థ కొంతమంది విదేశీయులను కిడ్నాప్ చేసినట్లు సమాచారం. ఈ ఘటన గురించి తెలుసుకున్న బండసోమారం గ్రామ ప్రజలు, ప్రవీణ్ కుటుంబ సభ్యులకు కన్నీటి పర్యంతమవుతున్నారు. అతని క్షేమం గురించి తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం ప్రవీణ్ ఆచూకీ కోసం బోర్‌వెల్ కంపెనీ ప్రతినిధులు ఢిల్లీలోని భారత రాయబార కార్యాలయం అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రవీణ్‌ను సురక్షితంగా విడిపించేందుకు భారత ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ విజ్ఞప్తి చేస్తున్నారు. విదేశీ గడ్డపై ఉగ్రవాదుల చెరలో చిక్కుకున్న తమ బిడ్డను త్వరగా స్వదేశానికి తీసుకురావాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నారు.

# దోచుకున్నది చాలదా.. మళ్లీ దోచుకుందామనా?

**దేవరకొండ, డిసెంబరు 6:** గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను పండబెట్టారని, ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం' అని సీఎం అన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. 'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.




# గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలన

**ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్**



**హైదరాబాద్, డిసెంబరు 6:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం ఏరియల్ వ్యూ ద్వారా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించారు. రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8,9 వ తేదీల్లో రైజింగ్ గ్లోబల్ సమిట్ జరగనుంది. తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడంతో పాటు రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెంచడమే లక్ష్యంగా ఈ సదస్సును తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. డిసెంబర్ 8 మధ్యాహ్నం ఒంటి గంటకు గ్లోబల్ సమ్మిట్ ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. తొలి రోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయి. మొత్తం 27 సెషన్లు ఉంటాయి. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయి. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుంది. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుంది. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్ పై చర్చ జరుగుతుంది. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుంది. డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ ప్రారంభం అవుతుంది. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది.


# రూ.1000 కోట్లతో ఓయూ అభివృద్ధి

**అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష**

**హైదరాబాద్, డిసెంబర్ 6:** చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) రూపురేఖలను మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. కార్పొరేట్ వర్సిటీలకు దీటుగా, అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో ఓయూను అభివృద్ధి చేసేందుకు రూ.1000 కోట్లకు పైగా వెచ్చించాలని నిర్ణయించింది. ఈ బృహత్ ప్రణాళిక అమలుపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం తన నివాసంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రణాళికలో భాగంగా వర్సిటీలో ప్రపంచస్థాయి పరిశోధనా కేంద్రాలు, మెగా హాస్టళ్లు, హైటెక్ అకడమిక్ బ్లాకులు నిర్మించనున్నారు. వీటితో పాటు సైకిల్, వాకింగ్ ట్రాక్‌లు, క్రీడా సదుపాయాలు, హెల్త్ కేర్ సెంటర్, కన్వెన్షన్ హాల్ వంటి ఆధునిక హంగులను కల్పించనున్నారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో విద్యార్థులు, ప్రొఫెసర్ల అభిప్రాయాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు సిద్ధం చేసిన డిజైన్ నమూనాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని, వారి సలహాలు స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటు డ్రాప్ బాక్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓయూ పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా చిహ్నాలు ఏర్పాటు చేయాలన్నారు. వర్సిటీలోని చారిత్రక, వారసత్వ కట్టడాలను సంరక్షించాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. ఓయూ అభివృద్ధికి ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. పనుల పురోగతిని సమీక్షించేందుకు ఈ నెల10న తాను ఓయూను సందర్శిస్తానని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# తెలంగాణ భవితకు బాట గ్లోబల్ సమ్మిట్

- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం
- విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచాన్ని ఆకర్శిస్తాం
- 8న గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రారంభోత్సవం
- మీడియాకు వెల్లడించిన మంత్రుల భట్టి, శ్రీధర్ బాబు



మొదటి పేజీ తరువాయి

ప్రారంభిస్తారని చెప్పారు. తొలిరోజు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రసంగాలు ఉంటాయని చెప్పారు. మొత్తం 27 సెషన్లు ఉంటాయన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంటరీ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తామని చెప్పారు. ఈ మేరకు శనివారం గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కలిసిన భట్టి సమ్మిట్‌కు ఆహ్వానించారు. డిసెంబర్ 8న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ప్రసంగాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 2.30గంటలకు రేవంత్ ప్రసంగిస్తారని చెప్పారు . మధ్యాహ్నం 3 గంటల నుంచి పలు రంగాలపై చర్చ జరుగుతుందని.. 3 గంటల నుంచి 4 గంటల వరకు విద్యుత్ రంగంపై చర్చ ఉంటుందని తెలిపారు. సెమీకండక్టర్లు, గ్రీన్ ఎర్జీ , ఎరోస్పేస్ ఎడ్యుకేషన్‌పై చర్చ జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సమ్మిట్ ముగుస్తుందన్నారు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు సమ్మిట్ మళ్లీ ప్రారంభం అవుతుందని భట్టి చెప్పారు. సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంద న్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కోరుకునే వారు ఈ సమ్మిట్ లో పాల్గొనవచ్చని చెప్పారు. ఇండిగో విమాన సమస్య ఉండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమైన వాళ్లు రావడానికి ఇబ్బంది ఉంటే వాళ్లకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, నిష్ణాతులను సమిట్‌కు ఆహ్వానించాం. ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని భావిస్తున్నాం. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ సంఖ్యలో వస్తారు. ముఖ్యఅతిథులకు సమస్య వస్తే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తాం. ఇలాంటి సమిట్ గతంలో ఎప్పుడూ జరగలేదు‘ అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ అజెండా ఖరారైంది. సోమ, మంగళవారాల్లో ఫ్యూచర్‌సిటీ వేదికగా ఈ సమిట్ జరగనుంది. అంగరంగ వైభవంగా అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రెండ్రోజుల సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖులు తరలిరానున్నారు. 8, 9 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని 'ఫ్యూచర్ సిటీ'లో 100 ఎకరాల విస్తీర్ణంలో సదస్సు నిర్వహిస్తున్నారు. దేశ, విదేశాల నుంచి దిగ్గజ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు హాజరు కానుండడంతో.. అంతర్జాతీయ ప్రమాణాలతో వేదికలు సిద్ధమవుతున్నాయి. 9న సాయంత్రం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది. ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ సెషన్‌లో పీవీ సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా పాల్గొననున్నారు. క్రియేటివ్ సెషన్‌లో రాజమౌళి, రితేష్ దేశ్‌ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమ చోప్రా పాల్గొంటారు.

# విదేశీ చట్టాలను మనదేశంలో ఎలా తెస్తారు

- ఇక్కడి పరిస్థితులు వేరు కదా
- కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాడుదాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో కేటీఆర్




**హైదరాబాద్, డిసెంబరు 6:** ప్రపంచంలోనే అత్యంత కుబేరులు భారతదేశంలో ఉన్నారని, అలాగే అత్యంత పేదరికం కూడా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని హెచ్చరించారు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, అయితే.. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని కేటీఆర్ హెచ్చరిక చేశారు. తెలంగాణ భవన్‌లో కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. దేశంలో 92శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే, కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరపున ఆర్థిక సాయం చేశారన్నారు. కనీసం పాలకుల్లో చలనమైనా వస్తుందని కేసీఆర్ సాయం చేశారని చెప్పుకొచ్చారు. నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థని కేటీఆర్ తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందన్నారు. అన్నింటికీ ముందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమే కారణమన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోనోపోలీ వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందోనన్నారు. ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం.. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని మండిపడ్డారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదన్నారు.కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్ పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లుగా మారాయన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని, ఇప్పుడు ఏ ఎన్నికలు లేవని, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని వివరించారు. లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందన్నారు. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని పిలుపునిచ్చారు. వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు

# సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియా

**కీలక నిర్ణయం దిశగా తెలంగాణ ప్రభుత్వం!**

**సాగు లెక్కల కోసం ప్రత్యేక యాప్ అభివృద్ధి**



**హైదరాబాద్, డిసెంబర్ 6:** వానాకాలం సాగు సమయంలో తెలంగాణలో యూరియా కోసం రైతుల ఎన్ని ఇబ్బందులు పడ్డారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. బస్తా యూరియా కోసం గంటల కొద్ది కిలోమీటర్ల మేర క్యూలైన్లలో నిల్చున్నారు. యూరియా కొరతపై ఇటు విపక్షాల నుంచే కాక ప్రజలు కూడా ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. ఇక విపక్షాలు అయితే ప్రభుత్వ అసమర్థత వల్లే కేంద్రం రాష్ట్రానికి సరిపడా యూరియాను సరఫరా చేయలేదని దుమ్మెత్తిపోశాయి. ఈ క్రమంలో యాసంగి సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి యూరియా కొరత లేకుండా, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టేందుకు గాను తెలంగాణ వ్యవసాయ శాఖ కఠిన చర్యలు తీసుకోవడానికి రెడీ అవుతోంది. దీనిలో భాగంగా ఈ సారి నుంచి సాగు విస్తీర్ణం ప్రకరమే యూరియా పంపిణీ చేయనున్నారు. అంటే రైతులు ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు అనే వివరాల ఆధారంగానే యూరియా పంపిణీ జరగబోతుంది. దీనికోసం రైతుల పట్టాదారు పాస్‌బుక్కుల నుంచి వివరాలు సేకరించి.. ఎంత యూరియా అవసరమో లెక్కలు తేల్చేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రైతులు తాము సాగు చేసే పొలం విస్తీర్ణం కంటే ఎక్కువ యూరియా తీసుకోకుండా ప్రత్యేక యాప్‌ని అభివృద్ధి చేస్తున్నారు. గత నెల నుంచి ఆధార్ లింకుతో ఈ–పాస్ యంత్రాల ద్వారా యూరియా, ఇతర మందుల అమ్మకాలు జరుగుతున్నాయి. రైతుకు ఉన్న భూమికి ఎంత యూరియా అవసరమో అంతే తీసుకునేలా చర్యలు చేపట్టారు. దీని వల్ల.. అధికారులను తప్పుదోవ పట్టించి బ్లాక్‌లో అమ్మడం కోసం.. ఎక్కువ యూరియా తీసుకుంటే దొరికిపోతారు. దీని వల్ల బ్లాక్ మార్కెట్‌ను కట్టడి చేయవచ్చని భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సీజన్‌కు 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అవసరమని కేంద్రానికి లేఖ రాసింది. ఈ నెలాఖరు వరకు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాలని కోరింది. అయితే, ఇప్పటివరకు రెండు నెలలకు సంబంధించిన యూరియా నిల్వల్లో సగం మాత్రమే రాష్ట్రానికి వచ్చిందని వ్యవసాయ శాఖ తెలిపింది. అక్టోబర్‌కు సంబంధించి 37 వేల మెట్రిక్ టన్నులు, నవంబర్ నెలకు సంబంధించిన 25 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరింది. రాష్ట్రంలో అక్టోబర్ నుండి ఇప్పటివరకు 3.10 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా జరిగింది. ఇప్పటికే మండల వ్యవసాయ శాఖ అధికారులు పంటలు వేసిన రైతులు ఏమేరకు యూరియా వాడకం చేస్తారో పట్టాపాసు బుక్ వివరాలు ఇచ్చి నమోదు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు అధికారులు వివరాల ప్రకారం 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేశారు. కేంద్రం మిగతా యూరియా కోటాను త్వరగా పంపాలని కోరుతున్నారు.

# రెండేళ్లుగా మా మీద ఏడ్వడం తప్ప చేసిందేమిటి?

- అసమర్థ పాలనతో ఎగిరెగిరి పడుతున్నావ్ రేవంత్
- సీఎం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, డిసెంబరు 6:** రెండేళ్లుగా కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిలదీశారు. ఈమేరకు సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అబద్దాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా అని నిలదీశారు. నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలో మీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదేపదే ఎందుకు అబద్దాలు చెబుతున్నారు అని నిలదీశారు. అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్–ఎల్‌బీసీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడని విమర్శించారు. కనీసం ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు. పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. భ్రమల నుంచి బయటికి వచ్చి చూడు రేవంత్ రెడ్డి అని హితవు పలికారు. నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు.. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.. నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరని అన్నారు. అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవ డం ఇదే కదా మీరు చేసిందని ప్రశ్నించారు. మూటలు, వాటాలు, కమిషన్లు ఇదే కదా మీకున్న విజన్ అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. నలుదిక్కులా గద్దల్లా మారి భూములను ఖతం పట్టిస్తున్నరరని.. ముఖ్యమంత్రి, మంత్రులు కలిసి అందిన కాడికి దండుకుంటున్నరని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది అని విమర్శించారు. కూట్లో రాయి తీయని రేవంత్ రెడ్డి మాట్లాడితే ప్రపంచ స్థాయి అంటుండటం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ అంటూ.. ఎవరిని మభ్య పెడుతున్నవని ప్రశ్నించారు. ఇందులో ఎన్ని కోట్ల స్కాంకు ప్లాన్ వేసినవు. ఇందులో ఎవరి వాటా ఎంత అని నిలదీశారు. గాల్లో మేడలు కట్టడం, అబద్దాలు చెప్పి రంగుల ప్రపంచం చూపడం మానేసి.. పాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు. చిల్లర మాటలు, వెకిలి చేష్టలతో రాష్ట్రం అభివృద్ధి చెందదు, ప్రజల సమస్యలకు పరిష్కారం లభించదని అన్నారు.

# పెరుగుతున్న చలి

**పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**హైదరాబాద్, డిసెంబర్ 6:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రమంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. హైదరాబాద్‌లో రాత్రి చలి పెరుగుతోంది. ఉత్తర తెలంగాణ చలిగుప్పిట్లోకి వెళుతున్నది. అటు విశాఖ మన్యంలో కూడా చలి పెరిగింది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రత ప్రజలకు వణుకు పుట్టిస్తుంది. ఇప్పుడే చలి తీవ్రత ఇలా ఉంటే.. రాబోయే జనవరి మాసంలో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. గత పక్షం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మధ్యాహ్నం ఉష్ణోగ్రతలు పెరిగిపోయి రాత్రి వేళల్లో చలి తీవ్రత కనిపిస్తుంది. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.0 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 11.5గా నమోదైంది. ఆదిలాబాద్ రూరల్ పిప్పల్‌ధరిలో 11.1, తలమడుగులో 11.2, బేల మండలం చప్రాలలో 11.7, మావల మండలంలో 11.8, గాదిగూడలో కారికెలో 12.0, తాంసిలో 12.3, ఇంద్రవెల్లిలో 12.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాలను దట్టమైన పొగమంచు కప్పేస్తుంది. ఉదయం 9గంటల వరకు బయటకు వెళ్లేందుకే ప్రజలు భయపడుతున్నారు. సాయంత్రం 5వరకే పనులను ముగించుకుని ఇళ్లలోకి వెళ్లి పోతున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా వెచ్చని దుస్తులను ధరిస్తున్నారు. చలి తీవ్రతకు చలి మంటలు వేసుకుంటు వెచ్చదనం పొందుతున్నారు. ఏపీలోని అల్లూరి జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. అల్లూరి జిల్లాలోని జి.మాడుగులలో 10 డిగ్రీలు, అరకులో 11 డిగ్రీలు, పాడేరులో 12 డిగ్రీలు, చింతపల్లిలో 12.5 , గూడెంకొత్తవీధి: 5.5, జి.మాడుగుల: 10డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. ఉష్ణోగ్రతలు పడిపోతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరుతోంది.



# ఉప ముఖ్యమంత్రితో సినీ ప్రముఖుల భేటీ

**తెలంగాణ రైజింగ్‌పై చిరు,నాగ్‌లతో చర్చ**

**హైదరాబాద్, డిసెంబరు 6:** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో సినీ నటులు చిరంజీవి, నాగార్జునలతో పాటు పలువురు ప్రముఖులు శనివారం ప్రజాభవన్‌లో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై భట్టితో చర్చించారు. ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని వారిని భట్టి విక్రమార్క ఆహ్వానించారు. తప్పకుండా వస్తామని చిరంజీవి, నాగార్జున చెప్పినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో సినీ రంగంపై ప్రత్యేక చర్చ జరగనుంది. సినీ రంగంలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో తెలంగాణను మొదటి స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం.. ఈ నెల 9న జరిగే సదస్సులో 'వన్ కంట్రీ – మెనీ సినిమాస్' పేరుతో ప్యానల్ డిస్కషన్స్ చేయాలని నిర్ణయించింది. ఈ చర్చలో ప్రముఖ దర్శకుడు సుకుమార్‌తో పాటు బాలీవుడ్ నటీనటులు జెనీలియా, రితేశ్ దేశ్‌ముఖ్ దంపతులు, అర్జున్ కపూర్, అనిరుధ్ రాయ్, పార్వతీ గోయెల్, అసిఫ్ అలీ, ప్రియదర్శన్‌లు పాల్గొంటారు. పలువురు నిర్మాతలు, దర్శకులు, ఓటీటీ సంస్థల ప్రతినిధులు, ఇతర సినీ ప్రముఖులు హాజరై తమ అనుభవాలను, అభిప్రాయాలను పంచుకుంటారు. ఫిల్మ్ ఇన్ తెలంగాణ పేరుతో సినిమాల నిర్మాణం, చిత్రీకరణ లొకేషన్లు సహా సదుపాయల కల్పనపై చర్చించనున్నారు.అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్ అనేది ఒక ఎకానిమిక్ సమ్మిట్ అని వివరించారు. ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైసింగ్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ అంత కలిసి కూర్చొని విజన్ డాక్యుమెంట్ రూపొందించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని సాధించడానికి ఈ విజన్ డాక్యుమెంట్ తయారు చేశామని వెల్లడించారు. ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 1:30 నిమిషాలకు తెలంగాణ రైసింగ్ సమ్మిట్ ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌లో వివిధ దేశాల నుంచి వచ్చే ప్రముఖ ఎకానమిస్ట్‌లు ప్రసంగిస్తారని తెలిపారు.అలాగే తనతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం అనేక ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సెషన్స్ ఉంటాయని వివరించారు. ఆయా డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన కార్యక్రమాలను మంత్రులు చూసుకుంటారని చెప్పుకొచ్చారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌లో అనేక మంది ఎక్స్‌పర్ట్స్ పాల్గొంటారని వివరించారు. 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు క్లోసింగ్ సెర్మనీ ఉంటుందని తెలిపారు. ఈ సెర్మనీలో ఎవరెవరు పాల్గొంటారనే విషయాన్ని ఓ ప్రకటన ద్వారా మళ్లీ తెలియచేస్తామని తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 డెలిగేట్స్ వస్తున్నారని వివరించారు. అమెరికా నుంచే 46మంది ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు. తెలంగాణ రైసింగ్ సమ్మిట్‌కు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. స్వయంగా అధికారులు వెళ్లి ఆఫీషియల్‌గా పిలుస్తారని

# మహానటి సావిత్రికి మరణం లేదు

**మంచి సినిమాలు తీస్తే అంతా ఆదరిస్తారు**

**సావిత్రి మహోత్సవంలో వెంకయ్యనాయుడు**



**హైదరాబాద్, డిసెంబరు 6 :** మహానటి సావిత్రికి మరణం లేదని, ఆమె చరిత్ర అజరామరమని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అన్నారు. చిత్రపరిశ్రమ ఉన్నంత వరకు ఆమె జీవిస్తూనే ఉంటుందని అన్నారు. 'మహానటి' సావిత్రి 90వ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతి వేదికగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆయన అనేక విషయాలపై మాట్లాడారు. మహానటిగా ప్రేక్షకాభిమానం సొంతం చేసుకున్న సావిత్రి 90వ జయంతి సందర్భంగా ఆమెకు నివాళి అర్పిస్తున్నా. 'సావిత్రి మహోత్సవం' అని ఈ కార్యక్రమానికి మంచి పేరు పెట్టారు. సావిత్రి జీవితం నుంచి ఎన్నో విషయాలు నేటితరం నేర్చుకోవచ్చు. నటిగా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమాజ శ్రేయస్సు కోసం ఆమె పాటుపడ్డారు. నేటి సినిమాల్లో కథానాయికకు ప్రాధాన్యం తగ్గిపోతోంది. కుటుంబ విలువలు ఉన్న సినిమాలు రావడం లేదు. అభినయం ప్రదర్శించే కథానాయికలను వేళ్ల మీద లెక్క పెట్టి చెప్పవచ్చు. ప్రస్తుతం ఒకరిద్దరు అలాంటి నటీమణులు ఉన్నా, వారికి తగిన అవకాశాలు రావడం లేదు. సినీ ప్రముఖులు ఈ దిశగా ఆలోచించాలని వెంకయ్యనాయుడు సూచించారు. తెలుగు సాహిత్యంలో ఉన్న ఎన్నో కథలను దర్శక–నిర్మాతలు ధారావాహికల రూపంలో నేటి తరానికి అందించాలని కోరారు. ఈటీవీ విన్ 'కథాసుధ' పేరుతో చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. సినిమా వ్యాపారమే అయినా, అది కళాత్మకమని నిర్మాతలు గుర్తు పెట్టుకోవాలన్నారు.. 'మహానటి' మూవీని అద్భుతంగా తీశారు. అశ్వనీదత్ కుమార్తెలు, ఆయన అల్లుడు నాగ్ అశ్విన్‌కు నా అభినందనలు. మంచి సినిమా ఉంటే నాతో సహా అందరూ చూస్తారు. దగ్గుబాటి రానా నిర్మించిన '35: చిన్న కథ కాదు', దిల్‌రాజు కుమార్తె హన్షిత నిర్మించిన 'బలగం', కొణిదెల నిహారిక 'కమిటీ కుర్రాళ్ళు', సుకుమార్ కుమార్తె సుప్రీతి 'గాంధీతాత చెట్టు' ఇలా ఎన్నో చిత్రాలు ప్రేక్షకుల అభిమానం సొంతం చేసుకోవడంతో పాటు, అవార్డులు సొంతం చేసుకున్నాయన్నారు.మన జీవనంలో అత్యంత చౌకగా లభించే వినోదం సినిమా. అప్పటి సినిమాల్లో హీరో–హీరోయిన్ ఒకరినొకరు తాకకుండా శృంగారాన్ని పండించేవారు. ఇప్పుడు తాకిన, గోకినా ఏం జరగడం లేదు. అంత తేడా వచ్చేసింది. సావిత్రిలాంటి నటికి మరణం లేదు. ఆమె మంచితనం కూడా చిర యశస్సు అందించింది. సినిమా వినోదం పాటు, సందేశానికీ ప్రాముఖ్యత ఇవ్వాలి. సందేశాత్మక సినిమాలు ఎవరు చూస్తారని అందరూ అనుకుంటున్నారు. రామోజీరావుగారు తీసిన సందేశాత్మక సినిమాలు ఆడలేదా? నేటి దర్శక–నిర్మాతలు ఆ అభిప్రాయాన్ని మార్చుకుని, కళాత్మక సినిమా తీయాలని కోరుకుంటున్నాఅని వెంకయ్యనాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ల భరణి తదితర నటులు, సావిత్రి కూతురు విజయచాముండేశ్వరి పాల్గొన్నారు.



సంపాదకీయం

# పాఠాలు నేర్చుకోని కాంగ్రెస్ నేతలు!

అసమర్థ రాజకీయాల వల్ల ప్రజా సమస్యలపై పోరాడడంలో కాంగ్రెస్ విఫలం అవుతూనే ఉంది. కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టాక రాహుల్ వైఫల్యం చూశాం. ఆయన ఓ రకంగా పారిపోయాడనే చెప్పాలి. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన లేదు. అందుకే రాహుల్ ఎప్పుడూ విఫల నాయకుడిగానే ఉంటున్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఓ ఎజెండా ఉండాలి. కానీ రాహుల్‌కు అలాంటిదేమీ లేదని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఓట్ చోరీ, గద్దీ చోడ్ అంటూ నినాదాలు, పార్లమెంట్ సమయాన్ని వృథా చేయడం, పేరుకు ఖర్గేను అధ్యక్షుడిని చేయడం వంటివన్నీ పనిచేయవని గుర్తిచడం లేదు. వంశపారంపర్య రాజకీయాలు చేయడం మానుకోవడం లేదు. వారి ఇంటినుంచే ముగ్గురు ఎంపిలో ఉన్నారు. తల్లీకొడుకు, కూతురు ఎంపిలు. అల్లుడు రాబర్ట్ వాద్రా కూడా రెడీగా ఉన్నాడు. పాదయాత్ర తప్ప రాహుల్ చేసింది, దేశానికి ఒరగబెట్టిందీ ఏమీ లేదు. గత పదేళ్ల యూపిఎ పాపాలను ప్రజల మరచిపోలేదు. మోడీ పాలనను, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. అయితే సమస్యలను ఎండగట్టే ప్రయత్నం చేయకుండా కేవలం..రచ్చ చేయడం ద్వారా మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని చూస్తోంది. అలా చేసి గత ఎన్నికల్లో ధమాల్ మంది. మరో నాలుగేళ్ల వరకు ఆ అవకాశం లేదు. ఈ లోగా కాంగ్రెస్ అంతర్గత సమస్యలను పరిష్కరించుకోవడం, ప్రజా సమస్యలపై దీర్ఘకాలిక పోరాటం చేయడం విపక్ష నేతగా రాహుల్ పనిచేయాలి. కర్నాటకలో సిఎం కుర్చీ కోసం కుమ్ములాటలు సాగుతున్నాయి. దీనిని సమర్థంగా పరిష్కరించే ధైర్యం రాహుల్‌కు లేదు. ఎందుకంటే కరవమంటే కప్పకు..విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా కర్నాటక వ్యవహారం ఉంది. రెండున్నరేళ్లు అయ్యింది కనుక డికె శివకుమార్‌కు ఒప్పందం ప్రకారం సిఎం సీటు అప్పగించాలి. దీనిని కూడా సమర్థంగా నిర్వహించలేక పోతున్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ మధ్య ఇటీవల బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లు జరిగాయి. అయినంత మాత్రాన సమస్య సమిసిపోదు. ఏం చేయాలో కాంగ్రెస్ అధ్యక్షుడు గా ఉన్న కార్నాటక నేత ఖర్గేకే తెలియదు. సమస్యను పరిష్కరించే సత్తా ఖర్గేకు లేదు. ఇంటిపోరునే పరిష్కరించుకోలేని నేతలు బిజెపిపై వేలెత్తి చూపడం ప్రజలు గమనించడం లేదనుకుంటే ఎలా? వీరి సమర్థత ఎలాంటిదో దీనిని బట్టి తెలుసుకోవచ్చు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గాడిన పెట్టేందుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి పార్టీ హై కమాండ్ సుముఖంగా లేదు. అంతెందుకు శశిథరూర్ లాంటి వారిని కంట్రోల్ చేసుకునే ధైర్యం లేదు. అంతకుమించి రాజకీయ నైపుణ్యం రాహుల్‌కు లేదు. వందిమాగధులు చెప్పింది విని తలూపే రాహుల్‌కు రాజకీయ నాయకత్వ లక్షణాలు అస్సలు లేవు. అందుకే విఫల విపక్షంగా ఉండడం వల్లనే మోడీ ఓ రకంగా నిరంకుశ నేతగా ఎదిగారని చెప్పాలి. పార్టీలో సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకోగల తెగువ, సత్తా పార్టీ నాయకత్వానికి లేవని చెప్పాలి. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ బతికి బట్టకట్టింది. అది కేవలం మోడీపై వ్యతిరేకత కారణంగానే అని చెప్పాలి. ఈ పరిస్థితి కారణంగా రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగిందని చెప్పడానికి లేదు. సొంత పార్టీ నేతల నుంచి ఆదరాభిమా నాలు కూడా ఇప్పుడు పెద్దగా దక్కడం లేదు. కర్నాటక, తెలంగాణల్లో స్థానిక పరిస్థితులు, స్థానిక నేతల వ్యూహాలే కాంగ్రెస్‌ను గెలిపించగలిగాయి. భారత రాజ్యాంగ ప్రతిని వెళ్లిన ప్రతిచోటా ఎత్తిచూపుతూ జాతి నిర్మాణానికి అంటూ ఆయన నినాదాలను వల్లె వేసినంత మాత్రాన కాంగ్రెస్ బతికి బట్టకట్టడం జరగదు. అనివార్యంగానే నెహ్రూ కుటుంబంపై ఉన్న ఆదరణతో కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ నాయకత్వాన్ని అంగీకరించాయి. కాంగ్రెస్‌కు తిరుగులేని నాయకుడుగా ఆయన ఆవిర్భవించారు. మరి పార్టీపై మరింత పట్టు సాధించేందుకు ఆయన పూనుకున్నారా.. అంటే లేదనే చెప్పాలి. పార్టీ కార్యకలాపాలు అన్నిటినీ స్వయంగా పర్యవేక్షిస్తున్న దాఖలాలు లేవు. పార్టీ సంస్థాగత వ్యవహారాలను చాలావరకు తన విధేయులకు, మరీ ముఖ్యంగా కేసీ వేణుగోపాల్ లాంటి వరికి అప్పగించారు. ఆయన సూచనల మేరకే కర్నాటకలో మొన్న డికె శివకుమార్, సిద్దరమాయ్యలు పరస్పరం అల్పాహార విందు ఇచ్చుకున్నారు. ఇది చల్లారదని తెలుసు. సీటుకోసం పోటీలో సిద్దరామయ్య పట్టువీడడం లేదు. తనకు న్యాయంగా దక్కాల్సిన సిఎం సీటు దక్కలేదన్న ఆగ్రహంతో డికె ఉన్నారు. కర్ణాటక కాంగ్రెస్‌లోని అంతర్గత సమస్యను గట్టిగా పరిష్కరించలేని నాయకుడు రాహుల్. ఇదే పరిస్థితి రేపు తెలంగాణలో కూడా వస్తుంది. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఒకరు, కైవసం చేసుకునేం దుకు మరొకరు కలహించుకుంటుండం అన్నది కాంగ్రెస్ నైజం. ఏ రాష్ట్రంలో అయినా ఇది పరిపాటిగా వస్తుంది. అందుకే కర్నాటక వ్యవహారంల పార్టీ హై కమాండ్ ఆ ఇద్దరినీ పిలిచి సమదుదాయించలేక పోతున్నది.దీనికి కారణం కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో లేకపోవడమే. కాంగ్రెస్ అధికారంలో ఉంటే రాష్ట్రాల్లో రాజకీయాలు నెరపడం సులువు. అటువంటి పరిస్థితులు ఇప్పుడు బొత్తిగా లేవు. అధికారం అన్నది కాంగ్రెస్‌కు చరిత్రగా మారింది. పార్టీలో నాయకుల మధ్య ఘర్షణలను సామరస్య పూర్వకంగా పరిష్కరించగల రాజకీయ సత్తా రాహుల్‌కు లేదు. నాయకత్వ తగాదాలకు పరిష్కారించగలిగే వ్యూహకర్తలు లేరు. గతంలో రాజస్థాన్‌లోనూ, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఈ పద్ధతిని అనుసరించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పార్టీలో అంతర్గత కలహాలు పెరిగిపోయాయి. ఫలితంగా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరాజయం పాలయ్యాయి. తాజాగా మితిమీరిన ఆత్మవిశ్వాసంతో బీహార్‌లో ఓటమి చవిచూసింది. ఓట్ చోరీ అని ప్రచారం చేసినా ఫలించలేదు. ప్రజల్లో ఉంటూ పోరాటాలు చేయడం నేర్చుకోవాలి. నినాదాలు కాకుండా విధానాలతో ముందుకు సాగాలి. అప్పుడే కాంగ్రెస్ బతికి బట్టకట్టగలదు.



# ముగిసిన పుతిన్ భారత పర్యటన

● కీలక మలుపు తిప్పిన పుతిన్ రాక



**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండురోజుల భారత పర్యటన ముగిసింది. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందుకు హాజరయ్యారు. విందు ముగిసిన తర్వాత అక్కడి నుంచి పుతిన్ నేరుగా విమానాశ్రయానికి చేరుకున్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. 'కలిసి సాగుదాం, కలిసి ఎదుగుదాం'.. అన్న నినాదంతో పుతిన్ తన భారత పర్యటనకు ముగింపు పలకడం విశేషం. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న పుతిన్‌కు ప్రధాని మోడీ స్వయంగా ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలికిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్‌కు రాష్ట్రపతి ముర్ము అధికారికంగా స్వాగతం పలికారు. భారత్– రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్ – రష్యా మధ్య పలు ఒప్పందాలు ఖరారయ్యాయి. రక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో రష్యన్ ఎడిషన్ భగవద్గీత, కాశ్మీరీ కుంకుమ పువ్వు, అసోం బ్లాక్ టీ, బెంగాల్ ముర్షిదాబాద్‌కు చెందిన వెండి టీసెట్, మహారాష్ట్రలో చేతితో తయారు చేసిన వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. పుతిన్ పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ మరో కీలక ప్రకటన చేశారు. రష్యన్లకు 30 రోజులపాటు ఉచిత ఇ టూరిస్టు, గ్రూప్ టూరిస్టు ఉచిత వీసాలను త్వరలో ప్రారంభిస్తామని మోడీ ప్రకటించారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో పుతిన్‌తో కలిసి సంయుక్తంగా జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని మోడీ వెల్లడించారు. అందువల్ల రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహార భద్రత, నౌకాయానం, ఎరువులు, విద్య, భారత్ నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు ఇవి దోహదపడ నున్నాయి. మాస్కోతో వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో దిల్లీకి సాయపడనున్నాయి. భౌగోళిక రాజకీయాలు ఎన్నెన్నో కుదుపులకు లోనైనప్పటికీ.. భారత్–రష్యా స్నేహం ధ్రువతారలా నిరంతరం వెలుగులీనుతూనే ఉందని పుతిన్‌తో భేటీలో మోదీ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత మార్గాల్లో ముగింపు పలకాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. భారత్–రష్యా బిజినెస్ ఫోరమ్‌లోనూ మోదీ, పుతిన్ పాల్గొన్నారు. 8 దశాబ్దాల్లో ప్రపంచం ఎన్నో ఎత్తుపల్లాలను చూసింది. మానవాళి అనేక సవాళ్లు, సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్–రష్యా మైత్రి ధ్రువతారలా నిలిచి ఉంది. పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం అనే పునాదులపై ఈ బంధం నిర్మితమైంది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై పుతిన్, నేను చర్చించారు. భారత్, రష్యా మధ్య మానవ వనరుల రాకపోకలను సులభతరం చేసేలా రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

## పురుషుడిపై మహిళ లైంగిక దాడి

మహారాష్ట్రలో విచిత్ర ఘటన



**పూణె, డిసెంబర్ 6:** మహారాష్ట్రలో ఓ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ పురుషుడికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడటమే కాకుండా, తనను పెళ్లి చేసుకోకుంటే రేప్ కేసు పెడతానంటూ ఓ మహిళ బెదిరించిన ఘటన పూణెలోని కోత్రుడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితురాలిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, ముంధ్వా ప్రాంతానికి చెందిన 37 ఏళ్ల వ్యక్తికి, కోత్రుడ్‌కు చెందిన 38 ఏళ్ల మహిళతో పరిచయం ఏర్పడింది. తాను హైకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్నానని ఆమె నమ్మబలికింది. బాధితుడిపై అతని భార్య పెట్టిన కేసులో న్యాయసహాయం చేస్తానని చెప్పి అతనికి దగ్గరైంది. ఈ క్రమంలో, అతనికి మత్తుమందు ఇచ్చి వేర్వేరు ప్రదేశాలకు తీసుకెళ్లి మూడుసార్లు లైంగికదాడి చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో ఆరోపించాడు. ఆ తర్వాత, నిందితురాలు తనను వివాహం చేసుకోవాలని బాధితుడిపై ఒత్తిడి తెచ్చింది. అతను అందుకు నిరాకరించడంతో, "నన్ను పెళ్లి చేసుకో, లేదా రూ. 2 లక్షలు ఇవ్వు. లేకపోతే నీపై లైంగికదాడి కేసు పెట్టి జైలుకు పంపిస్తాను" అని బెదిరించినట్లు బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## పుతిన్ గౌరవార్థం రాష్ట్రపతి భవన్ విందు

హాజరైన కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గౌరవార్థం నిన్న రాత్రి రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన విందుకు కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ హాజరుకావడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. ఇదే కార్యక్రమానికి లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రతిపక్ష నేతలైన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలకు ఆహ్వానం అందకపోవడం ఈ చర్చకు మరింత ఆజ్యం పోసింది. ఈ పరిణామాలపై ఎన్డీటీవీతో మాట్లాడిన శశి థరూర్, తాను విందుకు ఎందుకు హాజరయ్యారో స్పష్టతనిచ్చారు. విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా తన విధి నిర్వహణలో భాగంగానే తాను వచ్చానని తెలిపారు. ఇటీవల ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడుతున్న నేపథ్యంలో పార్టీ మారే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు ఆయన ఆచితూచి స్పందించారు. "నేను కాంగ్రెస్ పార్టీ ఎంపీని. ఎన్నికల్లో గెలవడానికి చాలా కష్టపడ్డాను. వేరే నిర్ణయం తీసుకోవాలంటే చాలా విషయాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజల కోసం పనిచేయడమే తన ప్రధాన బాధ్యత అని థరూర్ స్పష్టం చేశారు.




## వివాహ వయస్సు రాకున్నా సహజీవనం చేయొచ్చు

రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు

**రాజస్థాన్, డిసెంబర్ 6:** యువతీయువకుల సహజీవనం విషయంలో రాజస్థాన్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహ వయస్సు రాకున్నా సరే యువతీయువకులు మేజర్లయితే పరస్పర ఆమోదంతో సహజీవనం చేయొచ్చని స్పష్టం చేసింది. వివాహ వయస్సు రాలేదన్న కారణంగా రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛా హక్కును కాదనలేమని పేర్కొంది. ఈ మేరకు 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడి సహజీవనం కేసులో కోర్టు ఈ తీర్పు వెలువరించింది. యువకుడికి వివాహ వయస్సు రాలేదన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు తోసిపుచ్చింది. యువతి కుటుంబ సభ్యుల నుంచి హాని ఉందన్న యువకుడి ఆందోళన నేపథ్యంలో ఆ జంటకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. రాజస్థాన్ హైకోర్టులో 18 ఏళ్ల యువతి, 19 ఏళ్ల యువకుడు ఓ పిటిషన్ దాఖలు చేశారు. తామిద్దరమూ పరస్పర అంగీకారంతో సహజీవనం చేస్తున్నామని అందులో పేర్కొన్నారు. అయితే, యువతి కుటుంబం దీనిని వ్యతిరేకిస్తూ తమను చంపేస్తామని బెదిరిస్తోందని, తమకు రక్షణ కల్పించాలని యువకుడు కోర్టుకు విజ్ఞప్తి చేశాడు. ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆ జంట ఆరోపించింది. ఈ జంటలో యువకుడికి వివాహ వయస్సు (21 ఏళ్లు) రాలేదని, సహజీవనం కొనసాగించేందుకు అనుమతి ఇవ్వకూడదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు విన్నవించారు. అయితే పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనను కోర్టు కొట్టివేసింది. పెళ్లి వయస్సు రాలేదనే కారణంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించిన స్వేచ్ఛా హక్కును హరించలేమని పేర్కొంది. భారతీయ చట్టాల ప్రకారం సహజీవనాన్ని నిషేధించలేమని.. దీనిని నేరంగా కూడా చూడలేమని జస్టిస్ అనూప్ ధండ్ స్పష్టం చేశారు.

# విమానాల రద్దుపై సుప్రీంలో పిటిషన్

- మానవతా సంక్షోభం నెలకొందని పిల్
- తక్షణమే జోక్యం చేసుకోవాలని కోర్టుకు అభ్యర్థన





**న్యూఢిల్లీ,డిసెంబర్6:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభంపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. గత కొన్ని రోజులుగా 1,000కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంలో తక్షణమే న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ఇండిగో ఆల్ ప్యాసింజర్ అండ్ అనదర్' పేరుతో న్యాయవాది నరేంద్ర మిశ్రా ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. విమానాల రద్దు, తీవ్ర జాప్యం కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో 'మానవతా సంక్షోభం' తలెత్తిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. వృద్ధులు, పసిపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారితో సహా వేలాది మంది ప్రయాణికులు ఆహారం, నీరు, విశ్రాంతి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పౌరుల జీవించే హక్కు (ఆర్టికల్ 21)కు తీవ్ర విఘాతం కలిగించడమేనని తెలిపారు. పైలట్ల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన విమాన డ్యూటీ సమయ పరిమితి నిబంధనల అమలులో ప్రణాళిక లోపం వల్లే ఈ అంతరాయాలు ఏర్పడ్డాయని ఇండిగో బహిరంగంగా అంగీకరించింది. అయితే, ఈ మార్పులను ముందుగా అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవడంలో ఇండిగోతో పాటు డీజీసీఏ కూడా విఫలమయ్యాయని పిటిషన్‌లో ఆరోపించారు. ఈ సంక్షోభాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని కీలక మార్గాల్లో టికెట్ ధరలను రూ.50,000 వరకు పెంచి ప్రయాణికులను బందీలుగా మార్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై అత్యవసరంగా విచారణ చేపట్టేందుకు ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. విమానాల రద్దు వల్ల చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఇతర విమానాల్లో లేదా రైళ్లలో ఉచితంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేలా ఇండిగోను ఆదేశించాలని అభ్యర్థించారు. అలాగే డీజీసీఏ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సమగ్ర నివేదిక సమర్పించేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు.

# శాంతిభద్రతలపై రాజీపడేది లేదు

మొదటి పేజీ తరువాయి

భక్తుల మనోభావాలన్నా లెక్కలేదని... ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని ధ్వజమెత్తారు. 'జగన్ తన బాబాయి వివేకా హత్యనే సెటిల్ చేసుకుందామని చూశారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూశారు.. ఇంతకంటే ఘోరం ఉంటుందా? దొంగతనాన్ని కూడా తప్పు కాదని చెప్పే వాళ్లను ఏమనాలని ఆగ్రహం చెందారు. సెంటిమెంట్ విషయాల్లో కూడా సెటిల్‌మెంట్ అంటూ వ్యాఖ్యాలా.? దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి కట్టాడు కదా...తప్పేముందని జగన్ అత్యంత అనైతికంగా వాదిస్తున్నారు. భక్తులు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. శ్రీవారి ఆలయంలో ప్రతి అంశంలోనూ భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉంటుంది. అలాంటి సున్నిత అంశాలను కూడా సెటిల్‌చేశామని తేలికగా జగన్ మాట్లాడుతున్నారు. భక్తుల ఇచ్చిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్‌మెంట్ ఏంటని అన్నారు. శ్రీవారి హుండీలో చోరీపై జగన్ చేసిన వ్యాఖ్యలపై అన్నివర్గాల ప్రజల్లోనూ తీవ్ర ఆవేదన కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు అతీతంగా ఆ వ్యాఖ్యలను తప్పుపడుతున్నారు. రూ.72 వేలు అనేది చిన్న దొంగతనమని చెబుతున్నాడు. దేవుడు హుండీలో చోరీ చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా? కోట్ల మంది భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా పరకామణి విషయంలో జగన్ ఇలాంటి వ్యాఖ్యలు ఘోర పాపం కాదా' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు. ఏమాత్రం నైతికత లేని వాళ్లే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. తిరుమల పరకామణిలో రూ.70వేల చోరీకి రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధపడ్డారంటే ఇంకెంత సంపాదించి ఉంటారని ప్రశ్నించారు. తితిదేలో దోపిడీ ఏ స్థాయిలో చేశారో దీనిబట్టే అర్థమవుతోందన్నారు. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. జగన్‌కు దేవుడన్నా, ఏడుకొండల వాడి భక్తుల మనోభావాలు అన్నా, ఆలయాలు పవిత్రత అన్నా లెక్కలేదని దుయ్యబట్టారు. చుక్క పాలు లేకుండానే నెయ్యి తయారు చేసి దేవుడి ప్రసాదానికి సరఫరా చేసిన ఘనులా వీళ్లు అని సర్వత్రా చర్చ జరుగుతోంది. గతంలో నెల్లూరు, విజయనగరం జిల్లాలు ఎంతో ప్రశాంతంగా ఉండేవి.. వైకాపా హయాంలో నెల్లూరులో కూడా చాపకింద నీరులా మాఫియాను విస్తరింపజేశారు. లేడీడాన్స్ తయారవటం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ ప్రసక్తే లేదని స్పష్టం చేశా. శాంతి భద్రతలు అదుపు చేస్తున్నాం. అధికారం చేపట్టిన నాటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది. రాజధానిలో సమస్యలన్నీ పరిష్కారమై అభివృద్ధి జరుగుతుంటే రైతులు, ప్రజలు ఆనందంగా ఉన్నారు. ఇది రాజకీయంగా కొందరు తట్టుకోలేక బాధపడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన హైదరాబాద్ అభివృద్ధిని... నేటి అక్కడి పాలకులూ గుర్తిస్తున్నారు. ఆనాడు వేసిన అభివృద్ధి బీజం ఫలితంగానే కోకాపేటలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది' అని సీఎం గుర్తుచేశారు.



# ఏపీలోని పట్టణాలకు రూ. 281కోట్ల నిధులు

### జీవో జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

### రెండో విడతగా రూ. 281.89 కోట్ల విడుదల

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యాయి. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు, పది లక్షల లోపు జనాభా ఉన్న (నాన్-మిలియన్ ప్లస్) నగరాలకు రెండో విడత గ్రాంట్‌గా రూ. 281.89 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. ఈ నిధుల వినియోగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. ఈ నిధులను ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించనున్నారు. ముఖ్యంగా రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక అవసరాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విడుదలైన నిధులను "టైడ్" మరియు "అన్-టైడ్" గ్రాంట్ల రూపంలో కేటాయించారు. ఈ విధానం వల్ల ప్రతి పట్టణం తమ స్థానిక అవసరాలకు అనుగుణంగా నిధులను ఖర్చు చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఏయే పనులకు ఎంత మొత్తం కేటాయించాలనేది స్థానిక పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. ఈ నిధుల విడుదలతో రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పట్టణాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయి. ప్రభుత్వం జీవో జారీ చేయడంతో నిధుల వినియోగానికి మార్గం సుగమమైంది.

# ఆర్‌ఎస్‌ఎస్ తరహాలో టీటీపీ కేడర్ పనితీరు

**అమరావతి :** బీజేపీకి ఆర్‌ఎస్‌ఎస్ లాగా తెలుగు దేశం పార్టీకి పార్టీ కేబర్ పనిచేయాల్సి ఉందిన టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎలాంటి పదవులు ఆలోచించ కుండా ఆర్‌ఎస్‌ఎస్ నిస్వార్థంగా పనిచేస్తోందని ప్రస్తావించారు. అదే తరహాలో మన ఐడియాలజీ ప్రకారం పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. పలు కీలక సమీక్షలు, వన్ టు వన్ భేటీల ద్వారా దాదాపు అందరి ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మరో 37మంది ఎమ్మెల్యేల పనితీరు మరింత మెరుగుపడాల్సి ఉందని సూచించారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ప్రతీ ఒక్కరి పనితీరుపైనా నాలుగైదు మార్గాల్లో ఖచ్చితమైన సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానని పేర్కొన్నారు. స్కూల్ ఇన్నోవేటివ్ పార్టనర్‌షిప్ సమ్మిట్ పేరుతో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడదామని సూచించారు సీఎం చంద్రబాబు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిద్దామని తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు గంటల పాటు మీడియా సమావేశం పెట్టిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారు నేతలు. నెలకోసారి వచ్చి విజ్ఞత కోల్పోయి మాట్లాడేవారి మాటలకు విలువ లేదని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు జగన్ మాట్లాడే అర్థం పర్థం లేని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పరకామణి చోరీలో రాజీ వ్యవహారం దారుణం

### 11 నుంచి 25 వరకు అటల్-మోదీ సుపరిపాలన యాత్ర

### ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

**విజయవాడ :** పరకామణి చోరీ అంశంలో రాజీ చేయడాన్ని ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్రంగా తప్పు పట్టారు. దేవుడి సొత్తు విషయంలో రాజీ చేయడం సరికాదని పేర్కొన్నారు. పరకామణి చోరీ కేసు విచారణను జగన్ స్వాగతించాలని కోరారు. ఈ వ్యవహారంలో సీసీ ఫుటేజ్ ఎలా తొలగించారో బయటకు రావాలని పేర్కొన్నారు. కల్తీ నెయ్యి, పరకామణి ఘటనలపై పూర్తి స్థాయి విచారణ జరగాలన్నారు. జగన్ ప్రభుత్వంలో చేసిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధర్మం కోసం మాత్రమే తితిదే నిధులు కేటాయించాలని కోరారు. ఇకపోతే ఈ నెల 11 నుంచి 25 వరకు భాజపా ఆధ్వర్యంలో అటల్-మోదీ సుపరిపాలన యాత్ర చేపట్టనున్నారు. యాత్రకు సంబంధించిన కరపత్రాలు, ఇతర ప్రచార సామగ్రిని రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ తదితరులు ఆవిష్కరించారు. 'అటల్ ఆశయం.. మోదీతో సుసాధ్యం' పేరిట బస్సు యాత్ర నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. వాజ్‌పేయీ శత జయంతి కార్యక్రమాలను గుడ్ గవర్నెన్స్ డేగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. 'వాజ్‌పేయీని పార్టీలకతీతంగా అందరూ గౌరవిస్తారు. మొదటి నుంచి గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లారు. ఎవరినీ నొప్పించకుండా అన్ని పార్టీల మన్ననలను పొందిన వ్యక్తి ఆయన. నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారు' అని కొనియాడారు. అనంతరం శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.. వాజ్‌పేయీ వ్యక్తిత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పదవులను తృణప్రాయంగా త్యజించిన వ్యక్తి ఆయన. ఒక్క ఓటుతో ప్రధాని పదవి పోతుందని తెలిసీ.. విలువలు పాటించారు. అన్ని జిల్లాల్లో వాజ్‌పేయీ కాంస్య విగ్రహాలు ఆవిష్కరిస్తాం అని తెలిపారు.



## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నితీశ్ కుమార్

**పాట్నా :** బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ అరుదైన ప్రపంచ రికార్డును సొంతం చేసుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడంతో, ఆయన పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన పేరును వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించి, తమ జాబితాలో చేర్చింది. ఈ మేరకు సదరు సంస్థ నితీశ్ కుమార్‌కు ప్రత్యేకంగా అభినందన లేఖను పంపింది. ఒకే వ్యక్తి ఒక రాష్ట్రాన్ని పదిసార్లు పాలించడం భారత ప్రజాస్వామ్య చరిత్రలోనే అరుదైన ఘనత అని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తన లేఖలో పేర్కొంది. "1947 నుంచి 2025 మధ్య కాలంలో పదిసార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తొలి వ్యక్తిగా నిలవడం భారతదేశానికి గర్వకారణం. ఇది మీ అంకితభావానికి, దార్శనిక నాయకత్వానికి నిదర్శనం. బీహార్ ప్రజలు మీపై ఉంచిన విశ్వాసానికి ఈ అసాధారణ విజయం తార్కాణం" అని ప్రశంసించింది. సుపరిపాలన, అభివృద్ధి, సామాజిక సంక్షేమం కోసం నితీశ్ కుమార్ చేస్తున్న కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని ఆ సంస్థ కొనియాడింది. ఆయన నాయకత్వ పటిమ వల్లే పదేపదే ప్రజల మన్ననలు పొందుతున్నారని వివరించింది. ఈ అరుదైన గౌరవం దక్కడంతో నితీశ్ కుమార్‌కు పలువురి నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## డీకే శివకుమార్‌కు ఈవోడబ్ల్యూ నోటీసులు

### నేషనల్ హెరాల్డ్ కేసులో దర్యాప్తు

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు నేషనల్ హెరాల్డ్ కేసులో మరోసారి ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) పోలీసులు ఆయనకు నోటీసులు జారీ చేశారు. కేసులోని కొన్ని ఆర్థిక విషయాలు, లావాదేవీలపై వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు. విచారణకు హాజరు కావాలని కూడా ఆదేశించినట్లు తెలుస్తోంది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో ఈ కేసు చాలాకాలంగా నడుస్తోంది. ఇప్పటికే ఈ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు విచారణ ఎదుర్కొన్నారు. ఇదే కేసులో భాగంగా గతంలో కూడా డీకే శివకుమార్‌ను ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలు ప్రశ్నించాయి. తాజాగా ఆర్థిక నేరాల విభాగం పోలీసులు పంపిన నోటీసులతో ఈ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. కేసు విచారణలో భాగంగా కొన్ని కీలకమైన ఆర్థిక లావాదేవీలకు సంబంధించి డీకే శివకుమార్ నుంచి సమాచారం రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ నోటీసులపై శివకుమార్ ఎలా స్పందిస్తారు, విచారణకు ఎప్పుడు హాజరవుతారనేది ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామం కర్ణాటక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# యువతను దోచుకుంటున్నారు

మొదటి పేజీ తరువాయి



హైకోర్టు తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ)లో అకడమిక్ కన్సల్టెంట్ల నియామకం (2025-26)పై కీలక వ్యాఖ్యలు చేసింది. ఒప్పంద, పొరుగు సేవల విధానంలో తాత్కాలికంగా పోస్టులు భర్తీ చేయడాన్ని న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం తప్పుబట్టింది. విద్యాసంస్థలను అడ్డాకూలీల కేంద్రాలుగా మార్చడాన్ని, విద్యావ్యవస్థ నాశనం అవుతుంటే చూస్తూ ఊరుకోబోమని ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ నియామకాల విషయంలో పూర్తి వివరాలతో కోర్టులో కౌంటర్ వేయాలని ప్రభుత్వం, ఎస్వీయూ అధికారులను ఆదేశించింది ధర్మాసనం. తాత్కాలిక నియామకాలతో యువతను దోచుకుంటున్నారని, నిరుద్యోగుల పరిస్థితి ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల హక్కు అని, అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులు చట్టంలో లేవని పేర్కొంది. విభాగాల వారీగా పోస్టుల భర్తీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని, ఆ విధానాన్ని పాటించట్లేదని వ్యాఖ్యానించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల అమలును నిలుపుదల చేస్తూ, పోస్టుల భర్తీ విషయంలో ముందుకెళ్లకుండా న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అకడమిక్ కన్సల్టెంట్ల పోస్టుల భర్తీ ప్రక్రియపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌లో అకడమిక్ కన్సల్టెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ కె. కిశోర్‌కుమార్‌రెడ్డి, మరో ఇద్దరు హైకోర్టును ఆశ్రయించారు. నెలవారీ గౌరవవేతనం ప్రాతిపదికన.. రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు విరుద్ధంగా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు సింగిల్ జడ్జి వీరి అభ్యర్థనను తిరస్కరించడంతో ధర్మాసనం దగ్గర అప్పీల్ చేయగా విచారణ జరిపింది.. స్టే విధించింది. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీని తప్పుబడుతూ.. భర్తీ ప్రక్రియపై స్టే ఇవ్వొద్దన్న ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ అభ్యర్థనను తోసిపుచ్చింది. విశ్వవిద్యాలయం అక్టోబర్ 31న ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా వివిధ విభాగాలలో అకడమిక్ కన్సల్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని చూస్తోంది. అయితే, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను పాటించడం లేదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ పోస్టులకు నెలవారీ గౌరవవేతనం మాత్రమే ఇస్తున్నారని, ఇది శాశ్వత నియామకాలకు విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు తాజాగా ఏపీ హైకోర్టు స్టే విధించింది.

# పరకామణి చోరీ తరవాత పాశ్చాత్తాపం చెందా

**తిరుమల :** పరకామణి చోరీతో తాను తీవ్ర ఆందోళన చెందానని, అందుకే తన ఆస్తిలో 90శాతం శ్రీవారికి దానం చేశారనని టీటీడీ పరకామణి చోరీ కేసుపై నిందితుడు రవికుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను పెద్ద జీయ్యర్ మఠంలో గుమస్తాగా పని చేస్తూనే.. పలు వ్యాపారాలు చేశానని ప్రస్తావించారు. రెండేళ్ల క్రిత్తం పరకామణిలో చోరికి పాల్పడ్డానని తెలిపారు. పరకామణిలో చోరీ చేయడాన్ని మహాపాపంగా భావించి.. తాను, తన కుటుంబం తమ ఆస్థిలో 90 శాతం వేంకటేశ్వరస్వామివారికి రాసి ఇచ్చామని వివరించారు. తాను ఎవరి ఒత్తిడిలకు తల్లోగలేదని చెప్పుకొచ్చారు. శనివారం తిరుమల వేదికగా రవికుమార్ మీడియాతో మాట్లాడారు . తన ఆస్థిని, డబ్బులను కానీ తాను ఎవరికీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. తనను కొంతమంది బ్లాక్‌మెయిల్ చేశారని.. వారీపై కేసు కూడా పెట్టానని ప్రస్తావించారు. తాను కొన్ని శస్త్ర చికిత్సలు చేయించు కున్నానని.. కొంతమంది తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. న్యాయస్థానం ఆదేశిస్తే.. ఎలాంటి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి అయిన తాను సిద్ధమని చెప్పుకొచ్చారు. తాను, తన కుటుంబం తీవ్ర క్షోభ అనుభవిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా తమపై తప్పుడు ప్రచారం చేయొద్దని రవికుమార్ పేర్కొన్నారు

# హెరిటేజ్, భారతి సిమెంట్‌లను ఏపీకి తరలించండి

మొదటి పేజీ తరువాయి



చంద్రబాబులది రాజకీయ స్నేహం మాత్రమేనని.. వారి మనస్సులు ఎప్పుడూ కలవవని విమర్శించారు. కోనసీమ కొబ్బరికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల వ్యాఖ్యానించారు. అయితే, పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఉండవల్లి అరుణ్ కుమార్ స్పందించారు. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని పవన్ వ్యాఖ్యానించడం సరికాదని హితవు పలికారు. ఉప ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదని అన్నారు. ఏపీకి ముఖ్యమంత్రి అవుతాడని తాను నమ్మిన పవన్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని చెప్పుకొచ్చారు. శనివారం రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడారు ఉండవల్లి అరుణ్ కుమార్. ఈరోజు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి అని తెలిపారు. ప్రభుత్వానికి అపరిమిత హక్కులు కల్పించి ప్రజలు మౌనంగా ఉన్నప్పుడు దేశానికి పతనం మొదలవుతోందని అంబేద్కర్ చెప్పారని గుర్తుచేశారు. ఏపీలో అధికార, ప్రతిపక్షాలు మోదీకి అనుకూలంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పాంచజన్యం పుస్తకం చదివిన తర్వాత ఆర్‌ఎస్‌ఎస్‌లో నుంచి తాను బయటకు వచ్చానని స్పష్టం చేశారు. హిందూమతంపై 1964లో ఒక జడ్జిమెంట్ ఇచ్చారని ప్రస్తావించారు. హిందుత్వం అనేది మతం కాదని.. సనాతన ధర్మమని వివరించారు. బీజేపీ నేతలు రాజకీయం కోసం హిందూ మతాన్ని వాడుకుంటున్నారని విమర్శలు చేశారు. నార్త్ తరహాలో ఏపీలో బీజేపీ ఎప్పుడూ బలపడదని పేర్కొన్నారు. భారత్‌లో అమాయకుల జోలికి వచ్చే పాకిస్థాన్ టెర్రరిస్టులను కాల్చి పడేయాలని ఉండవల్లి అరుణ్ కుమార్ హెచ్చరించారు.

# జోగి రమేష్ అండతోనే మద్యం దందా

మొదటి పేజీ తరువాయి

దర్యాప్తు బృందం సిట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. కూటమి ప్రభుత్వంలో ఊరూరా నకిలీ మద్యం తయారవుతోందని దుష్ప్రచారం చేయడమే లక్ష్యంగా ఆయనతో ములకలచెరువులో జోగి రమేష్ నకిలీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేయించారని అధికారులు గుర్తించారు. విజయవాడ నకిలీ మద్యం కేసులో సిట్ ఎనిమిది మంది నిందితులపై ఎక్సైజ్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో పలువురు వ్యక్తుల పాత్రను అధికారులు వివరించారు. నకిలీ మద్యం తయారీకి సంబంధించి ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు (ఎ1), ఆయన సోదరుడు జగన్మోహన్‌రావు (ఎ2) కీలక పాత్ర పోషించినట్లు సిట్ అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించింది. చార్జిషీట్ ప్రకారం.. జనార్దనరావు, జగన్మోహన్‌రావులు జోగి రమేష్, జోగి రాములకు రెండు మూడు నెలలకొకసారి రూ. 3-5 లక్షలు అందించేవారని, కొన్నిసార్లు జనార్దనరావు నేరుగా నగదు అందించారని దర్యాప్తులో అధికారులు గుర్తించారు. 2006?2019 మధ్య జోగి రమేష్, జనార్దనరావులకు వ్యక్తిగత పరిచయాలు ఉండేవని ÷ూఎ÷ు పేర్కొంది. రమేష్, రాము స్వర్ణ బార్‌లో భాగస్వాములుగా ఉన్నారని, 2019లో దాని పేరు చెర్రీస్ బార్‌గా మార్చారని, 2017లో ఇబ్రహీంపట్నం బార్‌ల సిండికేట్‌లో రమేష్, రాములు కీలక పాత్రలో ఉన్నారని అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..

● మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు మండలం, డిసెంబర్,06(సమయం న్యూస్) :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా వికారాబాద్ జిల్లా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఈరోజు తాండూరు మండలం సంగెం కలాన్ గ్రామంలో పర్యటించి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తరపున ప్రచారంలో పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మీనాక్షి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు..ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమలు

● ఏకగ్రీవ గ్రామాల్లోనూ అమలులో ఎన్నికల కోడ్

● హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ: డిసెంబర్6 ( సమయం న్యూస్).:** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు.

మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున, చివరి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏకగ్రీవ గ్రామపంచాయతీల్లోను ఎన్నికల కోడ్ యథాతదంగా అమల్లోనే ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చివరి దశ ఎన్నికల ప్రక్రియ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటున్నందున ఎవరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించవద్దని, ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకుండా ఉండేలా ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

## చివరి దశ పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎంసీసీ కొనసాగుతుంది

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ డిసెంబర్6( సమయం న్యూస్) :** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతుండడంతో, చివరి దశ ఎన్నికలు పూర్తయ్యే వరకూ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ఒక గ్రామంలో పో లింగ్ పూర్తయిందని మాత్రమే ఎంసీసీ ఎత్తివేయబడదని, సర్పంచ్, ఉపసర్పంచ్ వంటి పరోక్ష ఎన్నికలు పూర్తిగా ముగిసే వరకు ఎంసీసీ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికైన సభ్యులకు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని, విజయోత్సవ ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, ప్రకటనలు, అభివృద్ధి హామీలు వంటి చర్యలను తక్షణమే నిరోధించాలని సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్లకు కలెక్టర్ ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఎన్నికల సమయంలో పార్టీ ర్యాలీలు, కార్యక్రమాలు, అభివృద్ధి ప్రకటనలు స్పష్టమైన ఎంసీసీ ఉల్లంఘనేనని కలెక్టర్ గుర్తుచేశారు. జిల్లాలో శాంతియుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 6 :** గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని గజ్వేల్ మండలం దాతర్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాసు దివ్య రాజకుమార్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలు దీవించాలని వారు కోరారు. వివిధ సంక్షేమ పథకానికి సంబంధించిన నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని వారు హామీ ఇచ్చారు. అదేవిధంగా 6,8. వార్డుల నుండి సంధ్య అనిల్, నాగలక్ష్మి అరవింద్ లను గెలిపించాలని ఆయన కోరారు

# అవినీతి రహిత సమాజానికి కృషి చేద్దాం

● జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య




**సంగారెడ్డి డిసెంబర్6( సమయం న్యూస్).:** అవినీతి నిర్మూలన పై అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్

అవినీతి రహిత సమాజానికి అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు.శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేటు లోని తన చాంబర్లో అవినీతి నిర్మూలనపై అవగాహన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవినీతి తీవ్రమైన నేరమని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ లంచం ఇవ్వకూడదని అన్నారు. లంచం తీసుకోవడం నేరమని అన్నారు. ప్రజలు ధైర్యంగా అవినీతి పై నిలదీయాలని సూచించారు. Real Heroes Dont Pay Bribe Corruption is a Crime, Not a ShortcutSpeak Up, Stand Tall, Stop Corruption వంటి సందేశాలతో కూడిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.ఎవరైనా అవినీతి ఘటనలను గమనించిన వెంటనే 1064 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. అవినీతి రహిత పాలనకు ప్రజల సహకారం అవసరమన్నారు. ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతగా సమాజంలో పారదర్శకతకు తోడ్పడాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో అవినీతి నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు రహస్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు డి.ఎస్.పి. కె. సుదర్శన్, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

● హైమావతి



**దౌలత బాద్ డిసెంబర్6( సమయం న్యూస్). :** జిల్లాలోని మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల మండలాలలో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లగా గుర్తించిన దౌలతాబాద్ మండలంలో 5 గ్రామాలు, రాయపోల్ మండలంలో 3 గ్రామాల పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు.దౌలతాబాద్ మండలం లో 5 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు

1.దొమ్మాట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,
2.సూరంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
3. దౌలతాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,
4. ఇందుప్రియాల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
5. తిరుమలాపూర్ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల

మరియు రాయపోల్ మండలంలోని 3 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు

1.రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
2. అనాజిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
3. మంతూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమాలవళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్ ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, పర్నిచర్, తాగునీటివసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు కావున వెబ్ కాస్టింగ్ కు పెట్టేందుకు సౌకర్యంగా ఉండాలని తెలిపారు. అలాగే పోలింగ్ స్టేషన్ లో కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాటు చెయ్యాలని ఆయా ఏంపిడిఓ లను ఆదేశించారు. ఆయా అంగన్వాడి సెంటర్, పాఠశాలలోని విద్యార్థులతో ఆప్యా యంగా పలకరించారు. పిల్లలతో తెలుగు పద్యాలు పలికించారు. బాగా చదువుకోవాలని టిచర్ చెప్పినట్లు వినాలని పిల్లకు సూచించారు.

# రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడలే మనకు శిరోధార్యం

● పలువురు వక్తల ఉద్ఘటన



**ఖమ్మం డిసెంబర్ 6 : ( సమయం న్యూస్ ) :** రాజ్యాంగ నిర్మాత , ప్రపంచ మేధావిడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడలే మనకు శిరోధార్యం అని పలువురు వక్తలుఉద్ఘాటించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎల్ హెచ్ పీ ఎస్ ( లంబాడీ హక్కుల పోరాట సమితి)రాష్ట్ర అధ్యక్షులు బానోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడుతూ ప్రజల అభివృద్ధికి పలు సంస్కరణ చర్యలు చేపట్టిన దూర దృష్టి ఆయనదని , ప్రజాస్వామ్య పరిరక్షణ కు రాజ్యాంగం ద్వారా రక్షణ కల్పించిన అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం కూడా అనేక చట్టాలను ప్రవేశపెట్టారనికొనియాడారు. తొలుత భాంసేఫ్ రాష్ట్రఅధ్యక్షురాలు విజయ కుమారిమాట్లాడుతూ దళిత బడుగు బలహీన మహిళవికాసానికి పాటుపడ్డ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలే మన జీవితాలకు మార్గద ర్శకత్వ అడుగుజాడలని కొనియాడారు.సామాజికవేత్త డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్ మాట్లాడుతూ నేటి పరిణామాలను ముందే ఊహించిన మేధావి అంబేద్కర్ అంటూ రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే మనం ప్రస్తుతం చూస్తున్నటువంటి సామాజిక రుగ్మతలను రూపుమాపవచ్చని అన్నారు. సామాజిక ఉద్యమ నాయకుడు గుంతెటివీరభద్రం మాట్లాడుతూ కేవలం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి మాత్రమే ఆకాంక్షించకుండా పలువురి సామాజిక అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా అందుకు అనుగుణంగా చట్టాల ను రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దార్శనికుడు అనికొనియాడారు. వీరనారీమ ణులఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ మహిళ అభ్యున్నతి గురించి కూడా స్త్రీ పురుష వివక్షత రానీయకుండా ప్రజాస్వామ్యంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ అనేక విషయాలలో ముందు చూపుతోమార్గ దర్శకపు విధానాలను చట్టాల రూపం లో ప్రవేశపెట్టా రనిఅన్నారు. అడ్వకేట్ షేక్. నజీమా మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత గా ప్రపంచ మేధావిగా పేరుగాంచిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రజాస్వామ్య పరిపుష్టికి బలమైన చట్టాలను రూపొందించారని కొనియాడారు. డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు ముందు చూపు వల్లనే తమలాంటివారు ఉన్నత స్థాయికి ఎదిగారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగం నిర్మాత అంబేద్కర్ కారణంగానే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి బాటలో ప్రయాణిస్తున్నాయనికొనియాడారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి తదనంతరం ఇతర మహా నాయకులకు పూలమాలలు వేసి , నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ పుల్లూరు నాగయ్య , భూక్య జ్యోతి , కలకోట స్పందన , సరోజన , త్రివేణి ,కృష్ణవేణి, నాగేంద్ర, సువర్ణ, అలివేణి, లక్ష్మి ,రంగమ్మ, రేణుక, ప్రమీల, ఝాన్సీ, షరీఫా బేగం , మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు ,పగిడిపల్లి నాగేశ్వరరావు, జి .అర్జున, లక్ష్మీపతి రాజు , చింతమల్ల వెంకన్న , దా మల్ల వెంకటేశ్వర్లు, లింగాల రవికుమార్పాల్గొనగా కళాకారుల జేఏసీ కన్వీనర్పమ్మి రవి సాంస్కృతిక బృందం సభ్యులు బద్రి , గురవయ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రచించిన గేయాలనుఆలపించారు.

# బీ ఆర్ఎస్ పార్టీ మద్దతు దారులను గెలిపించండి.



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 6 :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో కెసిఆర్ పార్టీ మద్దదారులను గెలిపించాలని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ మండలం ధర్మారెడ్డి పల్లి గ్రామంలో ఆ పార్టీ మద్దతుదానికి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గజ్వేల్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు జరుగుతున్న ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి మద్దతుదారులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభు త్వంతో అభివృద్ధి సాధ్యం కాదని కెసిఆర్‌తో సాధ్యమవుతుందని ఆయన చెప్పారు.

# పోలీసుశాఖలో హెూంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయం

- ఎస్పీ రోహిత్ రాజు
- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా 63వ హెూంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలు
- 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




**కొత్తగూడెం డిసెంబర్06( సమయం న్యూస్) :** పోలీసు శాఖలో హెూంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. 63వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు. ముందుగా ఎస్పీ గారు శాంతి కపోతాన్ని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా పోలీస్ శాఖలో భాగంగా పనిచేస్తున్న హెూంగార్డ్స్ ఆఫీసర్స్ నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. సుందరంగా అలంకరించిన వాహనంలో పరేడ్ నందు పాల్గొన్న 06 హెూమ్ గార్డ్స్ ప్లాటూన్స్ ను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వరదలు సంభవించినపుడు, ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హెూంగార్డ్ ఆఫీసర్స్ అంకితభావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతాయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో కూడా ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని వారికి సూచించారు. హెూంగార్డ్స్ ఆఫీసర్స్ సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. త్వరలో పదవీ విరమణ పొందుతున్న 02 మంది హెూంగార్డ్స్ ఆఫీసర్లకు, హెూంగార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో బహుమతులు సాధించిన వారికి ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. హెూమ్గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఆర్ఐ నరసిం హారావు, ఇతర అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అక్కడ ఏర్పాటు అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఆర్ఐలు హెూమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా హెూమ్ గార్డ్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి ఈశ్వర్ మృతికి సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన ముద్దాయి

- కాంగ్రెస్ బిజెపి చీకటి ఒప్పందం మేరకు జీవో 9 నుండి 46 కు మార్పు
- రిజర్వేషన్లు 42 నుండి 17 కుదింపు
- కొట్లాడి సాధించుకోవాలి ఆత్మహత్యలతో కాదు
- తెలంగాణఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య




**ఖమ్మం, డిసెంబర్ 6 : ( సమయం న్యూస్ )** కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ ,ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి జీవో 9 ని జారీ చేసి , మరోవైపు బిజెపితో చీకటి ఒప్పందం కుదుర్చుకొని 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తున్న జిఓ 9ను రద్దుచేసి , 50% రిజర్వేషన్ పరిధిలో ఎన్నికలు జరిపించేందుకు మరోసారి 46జీవోను తీసుకొని రావడం ద్వారా కేవలం 17 శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలు అయ్యాయి అని , తద్వారా సాయిశ్వర చారి ఆత్మహత్య చేసుకున్నాడని దీనికంతటికి సీఎం రెడ్డి ప్రధాన ముద్దాయి , రెండో ముద్దాయి బిజెపి అధిష్టానమని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులుబత్తుల సోమయ్య పేర్కొన్నారు:నివారం ఈశ్వర చారిచిత్రపటానికి , ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో కూడా కేవలం అగ్ర వర్ణాలు మాత్రమే పరిపాలన చేయాలని కుట్ర తోఈ రిజర్వేషన్ నాటకాన్ని ఆడారని ఆరోపించారు . తెలంగాణ ఉద్యమంలో కూడా బీసీ బిడ్డ శ్రీకాంత చారి ఇదేవిధంగా ఆత్మహత్యకు పాల్పడ్డాడని , అ నాటి ఉద్యమ పార్టీ అధికారంలో వచ్చిన అనంతరం శ్రీకాంత్ చారి కుటుంబాన్ని , ఇతర అమరవీరులకుటుంబాలను విస్మరించడమే కాకుండా తెలంగాణ ఉద్యమకారులకు బదులు తెలంగాణ ద్రోహులను అందలం ఎక్కించిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రతి అగ్రకులం బడుగు బలహీనవర్గాలను తమ రాజకీయాలకు పావులు గా వాడుకుంటుందని కాబట్టి ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా ఆత్మహత్యలకు పాల్పడ్డావద్దని హితవు పలికారు . ఎన్నోత్యాగాలు , ఉద్యమాలు పోరాటాలు చేసి , ఏ విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో , రిజర్వేషన్లను సాధించుకోవాలని తెలిపారు. బీసీల రాజ్యాధికార సాధన తోనేబీసీల తో పాటు బడుగు బలహీన వర్గాల సాధికారత కూడా సాధ్యమవుతుంది అంటూ ఈ అంశంపై రాజకీయాలు పార్టీలకతీతంగా బీసీలు ముందుకు రావాలని , నల్గొండ జిల్లాలో ఒకమంత్రి అను చర గణం బడుగు బలహీన వర్గాల కు చెందిన వ్యక్తితో బలవంతంగా మూత్రం తాగించడం గమనిస్తుంటేనిజాం కాలం నాటి దేశ్ముక్కుల పాలనను తలపిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్య వాదులు , మేధావులు , బీసీ సంఘాల నాయకులు ఈ అంశాలపై సంఘటిత పోరాటాలకుకదలి రావాలని పిలుపునిచ్చారు. సాయి ఈశ్వర చారి కుటుంబానికి కోటి రూపాయల ఎగ్రేషియే ప్రకటించాలని ,కుటుంబానికి వంద గజాల స్థలాన్నికేటాయించాలని , కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బత్తుల సోమయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఉద్యమ నాయకులు పాలకుర్తి కృష్ణ, అంబాల రామారావు, కుక్క సత్యం, అంగిడి బిక్షం, షేక్ అఫ్జల్, తునికి పాటి చారి, కర్రీ ముత్తయ్య, జంపాల అంజయ్య , కే .గురవయ్య , బొల్లికొండ పాపయ్య ,వడితియా రాజేష్ నాయక్, వద్దే పోయిన వెంకటేశ్వర్లు, తీగుళ్ల గోవింద్, మీగడ రామారావు,వు పద్మ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించండి

**-గ్రామాభివృద్ధి దిశగా అడుగులు వేయండి...**



**బాన్సువాడ డిసెంబర్ 6(సమయం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఎస్ ఎన్ పురం లో కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం. స్థానిక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ని మండలం ఎస్ఎన్ పురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి దండ్ల అనురాధ బాలరాజుకు మద్దతుగా ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాసుల బాలరాజు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీయే గ్రామాలకు నిజమైన అభివృద్ధి తీసుకువచ్చే శక్తి అని తెలిపారుప్రజలు కోరిన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేసిన పార్టీ కాంగ్రెస్ అన్న విషయాన్ని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు గ్రామస్థుల జీవితాల్లో వెలుగులు నింపాయి అని తెలిపారు. మీ ఒక ఓటు మీ పిల్లల భవిష్యత్తును సురక్షితం చేస్తుంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉంగరం గుర్తుపై వేసే ఓటుతో అభివృద్ధికి బాటలు వేస్తారు అని భరోసా కల్పించారు. గ్రామంలో మిగిలిపోయిన చిన్న చిన్న పనులను కూడా తక్షణమే పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు విశ్వసించే నాయకత్వం కాంగ్రెస్ అభ్యర్థులదే అని నమ్మకం వ్యక్తం చేశారు. పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూరైతుల సమస్యలు తెలిసిన నాయకులు కాంగ్రెస్ పార్టీ లోనే ఉన్నారని అన్నారు. ఎస్ఎన్ పురం లో నీటి సమస్యలు, సి సి రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు దశల వారీగా మెరుగుపరిచామని పేర్కొన్నారు. మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాలతో ముందుకు సాగేందుకు సహాయం చేస్తున్నామన్నారు. యువత చదువులో, ఉపాధి అవకాశాల్లో వెనకబడకుండా కృషి చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థులే గ్రామాభివృద్ధికి హామీ అన్న నమ్మకాన్ని ప్రజల హృదయాల్లో బలపరచాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా నిలిచిన దండ్ల అనురాధ బాలరాజును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. వార్డు అభ్యర్థులు కూడా విజయానికి తోడ్పడితే అభివృద్ధి వేగం పెరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల మాట వింటూ నిర్ణయాలు తీసుకునే నాయకులు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని తెలిపారు. నాయకులు మరోసారి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూసర్పంచ్ గా దండ్ల అనురాధ బాలరాజు మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థి అని వివరించారు. ఓటు శక్తితో అభివృద్ధి యాత్ర ముందుకు సాగుతుందని చెప్పారు. ప్రజలతో కలిసి పనిచేసే గ్రామ నాయకత్వం కాంగ్రెస్ నుంచే వస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబం అభివృద్ధి పొందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి అని పిలుపునిచ్చారు. ఎస్ఎన్ పురం ప్రజలు భారీగా హాజరై నాయకులకు తమ మద్దతును తెలిపిన వర్ని మండల ప్రజా ప్రతినిధులుకాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జిమద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ**



**నిజామాబాద్, డిసెంబర్ 06 ( సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని నవీపేట్ మండలం అభంగపట్నం, ఎడపల్లి మండలం జానకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల సంఖ్య, సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలకు మినహాయించి, మిగిలిన స్థానాలకు మాత్రమే ఎన్నిక జరపాలని, పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తరువాత జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలను ప్రకటించాలని, కోరంను సరిచూసుకుని ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించాలని, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఎన్నికల నియమావళి పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా జానకంపేటలో సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసి, ఓటర్లకు వారి ఈ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉందనే వివరాలు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ..** అనంతరం కలెక్టర్ ఎడపల్లి మండలం నెహ్రూ నగర్ లోని రేషన్ దుకాణాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు సన్న బియ్యం సజావుగా పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారదర్శకంగా బియ్యం పంపిణీ జరిగేలా చూడాలని రేషన్ డీలర్ కు సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు.

- విగ్రహానికి పూల మాల వేసిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి .



**హైదరాబాద్ డిసెంబర్6( సమయం న్యూస్) :** హైదరాబాద్: విశ్వవిజ్ఞాని నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు మరియు టి టి యూ సీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతే శోభన్ గారు గార్లు తార్నాక డివిజన్, లాలాపేట లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారూ మాట్లాడుతూ అంబేద్కర్ గారు దేశంలో ఉన్న బహుజనులకు చట్టపరమైన సర్వ హక్కులు రాజ్యాంగంలో కల్పించి మన జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు బీ.ఆర్ అంబేద్కర్ గారు, ఆయన ఆశయాలను మరకూడదన్నారు. ఈ సందర్భంగా స్థానిక జై భీమ్ సంఘం సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.



**బాన్సువాడ డిసెంబర్ 6 (సమయం న్యూస్) :** బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, ఉమ్మడి జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవం తెలపగా, అనంతరం వారు మాట్లాడుతూభారత రాజ్యాంగ శిల్పి, గొప్ప సామాజిక సంస్కర్త, సమానత్వం, న్యాయం, సమాన హక్కులు, విద్యతోనే శక్తి వంటి విలువలను ప్రజలలో నూరిపోసిన మహనీయుడని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన దారి నేటికీ య-ువతకు మార్గదర్శనం చేస్తోందని, సమాజంలోని ప్రతి వ్యక్తి గౌరవంతో జీవించాలి అన్న ఆశయాన్ని నిజం చేసేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం %-% ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఎరవల కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎజాజ్, జాతీయ వడ్డెర సంఘ అధ్యక్షులు పిట్ల శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు అమర్ చౌస్, హకీమ్, రఫీ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ మన్సూర్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు అలీముద్దీన్ బాబా, సొసైటీ డైరెక్టర్ సాయిలు, బోడా భాస్కర్, నాయకులు గౌస్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల మాక్ డ్రిల్

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్**

**ప్రజల భద్రత, తక్షణ స్పందన కోసం, మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహణ.**



**నారాయణపేట, డిసెంబర్,06(సమయం న్యూస్) :** నారాయణపేట: జిల్లా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ మరియు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నారాయణపేట సర్కిల్ పరిధిలోని పోలీసులకు ప్రత్యేక సాయుధ బలగాలతో కలిసి విస్తృత స్థాయిలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అని ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, పోలీసు సిబ్బందికి మాబ్ కంట్రోల్‌లో అనుసరించాల్సిన విధానాలు, కార్యాచరణ ప్రణాళికలు, గందరగోళ లేదా అత్యవసర పరిస్థితులు నెలకొన్నప్పుడు తక్షణ స్పందన సామర్థ్యం, ప్రజల ప్రాణ రక్షణకు చేపట్టాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడిందని ఆయన పేర్కొన్నారు. మాక్ డ్రిల్‌లో భాగంగా ఫుట్ ఫార్మేషన్, టీమ్ కోఆర్డినేషన్,హెచ్చరిక విధానాలు,చట్టపరమైన చర్యల అమలు పద్ధతులు వంటి అంశాలను సిబ్బంది ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. ఈ శిక్షణ ద్వారా పోలీసులు అత్యవసర పరిస్థితుల్లో మరింత చాకచక్యంగా, సురక్షితంగా ఎలా స్పందించాలో అవగాహన పొందారని ఎస్పీ తెలిపారు.ప్రజల భద్రత పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ప్రొఫెషనలిజం, సేవాభావంతో మాబ్ కంట్రోల్ నిర్వహించగలగాలి అని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్లులు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా సిబ్బంది స్పందనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు స్మోక్ గన్స్ మాబ్ పై ఫైర్ చేశారు మరియు ఫైర్ ఇంజన్ ద్వారా మాబ్ పై వాటర్ ను ఎలా ఫైర్ చేయాలి, అనంతరం వేపెన్స్ తో ఫైర్, ఎలాంటి పరిస్థితుల్లో ఏ విధమైన ఫైర్ వాడాలి అనే అంశాలను లైవ్ గా డెమో చేసి చూపించారు. దీనితో పోలీసు సిబ్బంది అనుభవం మరింత పెరిగిందని అధికారులు తెలిపారు.ఈ మాక్ డ్రిల్‌లో అదనపు ఎస్పి ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, రాముడు, నరేష్, సునీత, ఆర్ఎస్సైలు శివశంకర్, మద్దయ్య, కానిస్టేబుళ్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు-షేక్ యాస్మిన్ బాషా



**పరిగి,కుల్కచెర్ల మండలాలు,డిసెంబర్,06(సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు షేక్ యాస్మిన్ బాష శనివారం ఆయా మండలాల్లో పర్యటించి ఎన్నికలకు సంబంధించి స్క్రుటినీ మరియు ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వికారాబాద్ జిల్లా లోని కుల్క చెర్ల మండలం కాముని పల్లి క్లస్టర్, పరిగి మండలం రంగా పూర్ క్లస్టర్ నందు స్క్రుటిని పరిశీలించి తగు సూచనలు చేశారు.అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి క్షుణంగా పరిశీలించాలని, ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ ఎలాంటి పొరపాట్లు జరుగకుండా స్క్రూటి ని సజావుగా జరిగేలా చూడాలన్నారు.నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు ఉన్నాయా లేవా అని నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అబ్జర్వర్ వెంట డి ఆర్ డి ఓ శ్రీనివాస్,నోడల్ అధికారులు, స్థానిక అధికారులు ఉన్నారు.

## కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్




**నారాయణపేట, డిసెంబర్,06(సమయం న్యూస్):** గ్రా మ పంచా య తీ ఎ న్ని క ల ని ర్వహణ ఏర్పాట్లలో భాగంగా రెండో విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండ వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మీ సమక్షంలో శనివారం నిర్వహించారు.జి ల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జ రిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఒక్కో మండల ం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధ ులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించా రు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకు ని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు.

జిల్లాలోని 95 గ్రామ పంచాయతీల సర్పంచ్, 900వార్డుల స్థానాలకు, 904 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అ ధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,డీపీఓ సుధాకర్ రెడ్డి, డీఈఓ గోవిందం రాజులు, డీపీఆర్ ఓ రషీద్ పాల్గొన్నారు.

# పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు రెండవ దశ అమలు

**● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, డిసెంబర్ 6 : ( సమయం న్యూస్ ) :** పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ దశ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లు, పాఠశాల సిబ్బందితో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలుపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం మొదటి దశను విజయవంతంగా అమలు చేసిన ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు. రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఉపాధ్యాయులు అందించిన ఫీడ్ బ్యాక్ ప్రకారం కార్యచరణ సిద్ధం చేశామని అన్నారు. రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లల కోసం రెండు రకాల స్టడీ మెటీరియల్స్ సిద్ధం చేశామని, వెనుక బడిన విద్యార్థులకు బేసిక్స్ మరింత బలోపేతం చేసేలా మెటీరియల్, మంచి ప్రగతి సాధించిన విద్యార్థులకు వైవిధ్యమైన పదాలతో కూడిన మెటీరియల్ తయారు చేశామని అన్నారు.ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రారంభించిన మొదటి వారం కేవలం 11 శాతం విద్యార్థులు మాత్రమే వ్యాఖ్యాలు చదివే సామర్థ్యంతో ఉన్నారని, గత బుధవారం ఆ సంఖ్య 36 శాతానికి చేరిందని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు.రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి మొదటి వారం వరకు 75 శాతం విద్యార్థులకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం రావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పాఠశాలలో కొనసాగించాలని ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ కోసం కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని, పిల్లలు బట్టి పద్దతులలో చదవకుండా ఆ పదాన్ని ఆ శబ్దం ఎందుకు వస్తుందో ఫోనేటిక్స్ తో నేర్చుకోవాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయం లో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియ జేయాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తూ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం సరైన ఫలితాలు అందేలా చూడాలని అన్నారు. ఉపాధ్యా యులు పిల్లల బోధన, రీడింగ్ సామర్థ్యం పెంపుపై అధికంగా దృష్టి సారించేలా చూడాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని అన్నారు.

పిల్లలకు ఫోనేటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని, మీరు కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో (అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు) యాప్ లో అప్ డేట్ చేయాలని, ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థితులను అప్ డేట్ చేయాలని, తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో పిల్లలకు రోజు రీడింగ్ చేసే అలవాటు వచ్చిందని, ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చాలా సంతృప్తిని కలిగించిందని అన్నారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల నుంచి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు ద్వారా వచ్చిన ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, కాంప్లెక్స్ హెచ్ ఎంలు, ఆర్పిలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు.

- **ఏకగ్రీవం జరిగిన గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ వర్తిస్తుంది.**
- **నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



**నారాయణపేట, డిసెంబర్,06(సమయం న్యూస్):** నారాయణపేట జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు (18.12.2025) జిల్లా అంతట ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి దశ పోలింగ్ తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత కూడా సంబంధిత గ్రామాలు, మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని, మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగిపోతుందని తెలిపారు. అందువల్ల మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇత రులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిం చరాదని ఆమె సూచించారు. ఏకగ్రీవమైన గ్రామపంచా యతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు. ఈనెల 11, 14, 17 తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, నాయకులు, అలాగే ప్రజలు ఎంసీసీ నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# హోంగార్డ్ వ్యవస్థ పోలీసు శాఖలో ముఖ్యమైన అంతర్భాగం

**- ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్.**



**వికారాబాద్, డిసెంబర్,06(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 63వ హోంగార్డ్స్ రైసింగ్ డే వేడుకలను జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా ఎస్పీ పరేడ్ కమాండర్, ఆర్ఐ అంజాత్ ఎ పాషా నుండి గౌరవ వందనం స్వీకరించి, హోంగార్డ్స్ పరేడ్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. హోంగార్డ్ సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణ, నీట్ టర్న్ ఔట్ ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా 1946 డిసెంబర్ 6న స్వచ్ఛందంగా ప్రారంభమైన హోంగార్డ్ వ్యవస్థ నేడు పోలీసు శాఖలో ఒక ముఖ్యమైన అంతర్భాగంగా మారిందని కొనియాడారు. అత్యవసర పరిస్థితులలో, ప్రకృతి విపత్తుల సమయంలో, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు పట్టణ ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖకు హోంగార్డ్ అధికారులు అదనపు బలంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. హోంగార్డుల నిబద్ధత మరియు క్రమశిక్షణ పోలీసు శాఖకు గర్వకారణమని తెలిపారు.హోంగార్డుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను ఎస్పీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. హోంగార్డ్ సిబ్బంది యొక్క రోజువారీ వేతనాన్ని ₹921 నుండి ₹1000కి, అలాగే పరేడ్ అలవెన్స్‌ను ₹100 నుండి ₹200కి పెంచడం జరిగిందన్నారు. అంతేకాక, జిల్లాలో విధి నిర్వహణలో మరణించిన కృష్ణ & వెంకట్ రెడ్డి ఇద్దరు హోంగార్డ్ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికీ ₹5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయించడం జరిగిందని తెలియజేశారు. హోంగార్డ్ వ్యవస్థ యొక్క క్షేమం మరియు వారి సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా, జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ, అంకితభావం మరియు క్రమశిక్షణ కనబరిచిన పలువురు హోంగార్డ్ సిబ్బందికి ఎస్పీ స్నేహ మెహ్రా తమ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేసి వారిని అభినందించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణకు పరేడ్ & డ్రిల్ చాలా ముఖ్యం అని వివరిస్తూ, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క హోంగార్డు అధికారికి పేరుపేరునా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ హోం గార్డ్స్ అధికారులతో మొక్కలు నాటడం జరిగింది. అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డిఎస్పి వీరేష్, వివిధ పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, హోం గార్డ్స్ జిల్లా ప్రసిడెంట్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రటరీ చాంద్ పాషా మరియు పోలీసు సిబ్బందితో పాటు హోంగార్డు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, డిసెంబర్ 6 : ( సమయం న్యూస్ ) :** పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు వేసేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించే ఓటర్లకు, అత్యవసర సేవలలో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని, దీనికోసం పోస్టల్ ఓటింగ్ సెంటర్/ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ సంబంధిత మండలాల ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8న, రెండవ విడతలో పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 12న, మూడవ విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 15న ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఆదేశాలమేరకు కొడంగల్ మండలంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్

**కొడంగల్ మండలం, డిసెంబర్,06(సమయం న్యూస్) :** ఎన్నికల నేపథ్యంలో.. ప్రజలలో ధైర్యం నింపడమే ఫ్లాగ్ మార్చ్ ముఖ్య ఉద్దేశంజిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) శ్రీధర్ రెడ్డి రాబోయే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే లక్ష్యంతో,వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని క్రిటికల్ గ్రామాలుగా గుర్తించబడిన ప్రాంతాలలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రావులపల్లి,అంగడిరాయచూరు, మరియు రుద్రారం,హస్నాబాద్, పర్సాపూర్, గ్రామాలలో కొడంగల్ సర్కిల్ పోలీస్ సిబ్బందితో పాటు, టీజీఎస్పీ (తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్) మరియు ఏఆర్ (ఆర్మ్డ్ రిజర్వ్) పోలీస్ సిబ్బంది కలిసి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గుర్తించబడిన ఈ గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ



సంఘటనలు జరిగినా, లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని సీఐ శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలలో ధైర్యాన్ని పెంచి, చట్టాన్ని ఉల్లంఘించాలని చూసే వారికి బలమైన హెచ్చరిక పంపడమే తమ లక్ష్యమని అధికారులు తెలిపారు.

# 63వ హోం గార్డుల రైజింగ్ డే ఘనంగా నిర్వహణ

- విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోం గార్డులకు ప్రశంస పత్రాలు అందించిన:
- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్
- హోంగార్డ్ వ్యవస్థ పోలీస్ శాఖలో అంతర్భాగమే వారి సంక్షేమానికి కృషి

**నారాయణపేట, డిసెంబర్,06(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 63వ హోం గార్డుల (ఆవిర్భావ దినోత్సవం) రైజింగ్ డే ను శనివారం రోజు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పరేడ్ అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో హోం గార్డులతో ఇంటరాక్ట్ అయిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ వారి సమస్యలను వివరంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజా భద్రత, విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ వంటి కీలక రంగాల్లో హోం గార్డులు పోలీస్ శాఖలో అంతర్భాగంగా కలిసి పనిచేస్తూ, నిష్ఠ, నిబద్ధతతో అద్భుత సేవలు అందిస్తున్నారని అన్నారు. నేరాల నివారణలో, కమ్యూనిటీ పోలీసింగ్ లో, అత్యవసర సేవల్లో హోం గార్డుల పాత్ర అపారమైందన్నారు.హోం గార్డుల సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు.రోజువారీ వేతనం ₹921 నుండి ₹1000 కు ప్రభుత్వం పెంచిందని, హోం గార్డు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే యాక్సిస్, ఎణఖీజ బ్యాంకుల ద్వారా ₹30 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుందని, ఔట్ పేషంట్ చికిత్సకు ₹10,000 సహాయం, సహజ మరణం / ప్రమాద మరణాలకుయాక్సిస్ బ్యాంక్ ద్వారా 5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు.రాబోయే రోజుల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు పరిశీలనలో ఉందని, కొత్త హోం గార్డ్ పోస్టులు రిక్రూట్మెంట్ పరిశీలనలో ఉంది అని తెలిపారు.ఎస్పీ వినీత్ మాట్లాడుతూ...హోంగార్డ్ వ్యవస్థ పోలీస్ శాఖలు అంతర్భాగంగా పనిచేస్తుందని వారి అసాధారణ కర్తవ్యనిర్వహణ చేసే ప్రతి ఒక్క హోం గార్డు అధికారికి నా ప్రత్యేక సెల్యూట్. మీ సేవలకు పోలీస్ శాఖ తరఫున పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది బాగా పని



చేసిన హోంగార్డులకు ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగిందని, పోలీసులతో పాటు నన్ను సౌకర్యాలు కల్పించడంతో పాటు విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతతో పనిచేయాలని తెలిపారు.హోం గార్డుల ఆరోగ్యం, ఫిట్నెస్, టీమ్ స్పిరిట్ పెంపునకుగాను వాలీబాల్, కబడ్డీ, 100 మీటర్ల రన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించామని, క్రీడలలో గెలుపొందిన వారికి, పోలీసు శాఖలో బాగా పని చేసిన హోం గార్డులకు ఎస్పీ మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్,డీఎస్పీ నల్లపు లింగయ్య,హోం గార్డ్స్ ఇన్చార్జ్ ఎస్సై మద్దయ్య, ఆర్ ఎస్సై శ్వేత, జిల్లాలోని హోం గార్డులు పాల్గొన్నారు.

# బలిదానాలు వద్దు బరిగేసి కొట్లాడుదాం

- బీసీ రిజర్వేషన్లు సాధించుకుందాం

**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 6 :** సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్ పార్టీయే కారణమని, అతని కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం ముందు కొవ్వొత్తులతో సాయి ఈశ్వర చారికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించి, కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ 42% చేస్తా అని హామీలు ఇచ్చి అమలు చేయని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. బీసీల పట్ల అవలంబిస్తున్న దొంగ వైఖరిని బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీల తీరును ప్రజలు గమనించి స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం నేర్పాలని ప్రజలను కోరారు. సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని కోటి రూపాయల నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. యువత బలిదానాలు చేసుకోవద్దని బరి గీసి వచ్చిన రిజర్వేషన్లు మనం సాధించుకుందామని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కళ్యాణకర్ నర్సింగరావు,మర్కంటి కనకయ్య, జఖీయుద్దిన్,మామిడి శ్రీధర్, నవాజ్ మీరా, మల్లేశం గౌడ్, బొగ్గుల చందు, శ్రీరామ్ శ్రీధర్, కూరాకుల సాయి తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పరిగిలో ఘన నివాళులు

**పరిగి, మున్సిపల్(మం)డిసెంబర్,06(సమయం న్యూస్)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం పరిగి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించారు.రాజ్యాంగ నిర్మాత మహానుభావుడు అంబేద్కర్ చూపించిన మార్గం సమాజ పురోగతికి మార్గదర్శకమని ఈ సందర్భంగా మహేష్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, వ



ాజీ ఏయంసి చైర్మన్ సురేందర్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, బీఆర్ఎస్ మండల అద్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, జాక్ రవికుమార్, వారాల రవీంద్ర, ఎదిరే కృష్ణా అలాగే పార్టీ కార్యకర్తలు స్థానికులు పాల్గొని నివాళులు అర్పించారు.

# రామ్ సాగర్ లో కుంట స్వామి ముమ్మర ప్రచారం.



**రాయపోల్,డిసెంబర్ 6:** రాయపోల్ మండలం రాం సాగర్ గ్రామం లో కుంట స్వామి ముమ్మరం గా ప్రచారం చేస్తున్నారు.సర్పం చ్ అభ్య ర్థి కుంట స్వామి సర్పంచ్ పద వికి పోటీ చేస్తున్నారు. శనివారం గ్రామస్తులతో కలిసి వా డ వాడ ల తిరుగు తూ కత్తె ర గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించా ల ని కోరుతున్నారు.గ్రామం లో పెద్ద ఎత్తు న అభివృ ద్ధి ప ను లు చేసి రాం సాగ ర్ గ్రా మా న్ని ఉత్తమ గ్రా మ పంచాయతీగా తీర్చిదిద్దు తానని చెబుతున్నా రు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని భరోసా కల్పిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా.

- మైసని ప్రభాకర్



**రాయపోల్,(ఆంధ్రప్రభ),డిసెంబర్ 6 :** ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని రాం సాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మైస్సని ప్రభాకర్ కోరారు.శనివారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సర్పంచిగా పోటీ చేయడం జరుగుతుందన్నారు. తమను గెలిపిస్తే ఆదర్శ గ్రామంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. యువత, మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు తాను ఎల్లవేళలా అండగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తమపై నమ్మకంతో గ్రామ సర్పంచిగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎలాంటి సమస్యలున్నా.. తక్షణమే స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.



**రాయపోలు,డిసెంబర్ 6:** రాయపోల్ మండలంలోని ముంగిస పల్లి గ్రామ సర్పం చ్ అభ్యర్థి కొత్త రాధాబా యి రాజేశ్వర్ రావు కు ఒక్కసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాన ంటూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.శనివారం ఇంటింటా ప్రచారం చేస్తూ తన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించా లని ఓటర్లను (ఎశే వతీం) అభ్యర్థిస్తూ ప్రచారంలో దూసుకుపోతు న్నారు. ఈ ప్రచార కార్యక్రమం లో ముంగిస పల్లి గ్రామ ఓటర్లు అడుగ డుగునా నీరాజనం పలుకుతూ విజయం నీదేనంటూ దీవెనలు ఇస్తున్నారు. గ్రామ సమస్యల పట్ల అవగాహన ఉందని సర్పంచ్ గా తనను గెలిపిస్తే ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, గ్రామంలో మురికి కాల్వల, సీసీ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేసి ముంగిస పల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుంచుతానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు.ఈ నెల 11 జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి బారి మెజారిటీ తో గెలిపించాలని కోరుతున్నారు.

# కీలక పోలింగ్ కేంద్ర్రాలపై కలెక్టర్ హైమావతి సమగ్ర పరిశీలన



**రాయపోల్, డిసెంబర్ 6:** జిల్లాలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో క్రిటికల్‌గా గుర్తించిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దౌలతాబాద్ మండలంలోని ఐదు గ్రామాలు,రాయపోల్ మండలంలోని మూడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కీలక స్టేషన్ల వద్ద ఆమె ఏర్పాట్లను సమీక్షించారు.దౌల్తాబాద్ మండలంలో దొమ్మాట ప్రాథమిక పాఠశాల, సూరంపల్లి ఎంసీపీ పాఠశాల,దౌల్తాబాద్ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ఇందుప్రియాల్ జెడ్పీ హైస్కూల్, తిరుమలాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించారు. రాయపోల్ మండలంలోని రాయపోల్ జెడ్పీ హైస్కూల్, అనాజిపూర్ జెడ్పీ హైస్కూల్, మంతూరు ఎంసీపీ పాఠశాలల్లో సన్నాహకాలను ఆమె పరిశీలించారు.పోలింగ్ సమయంలో ఎటువంటి ఆటంకం లేకుండా ఉండేందుకు విద్యుత్, లైటింగ్, ఫ్యాన్స్, ర్యాంపులు, మరుగుదొడ్లు, తాగునీరు, ఫర్నిచర్ వంటి సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్రిటికల్ స్టేషన్లలో వెబ్‌స్టింగ్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, అవసరమైతే అక్కడే కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పర్యటనలో భాగంగా అంగన్‌వాడి, పాఠశాలల్లో చిన్నారులతో కలెక్టర్ ఆప్యాయంగా మాటలాడి పద్యాలు చెప్పించారు.బాగా చదవాలని,గురువులు చెప్పిన మాటలను శ్రద్ధగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎంపీడీవో శ్రీనివాసరావు,దౌల్తాబాద్ సయ్యద్ జాపూర్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.



**రాయపోల్,డిసెంబర్6:** రాయపోల్ గ్రామ ప్రజలు ఆదరించి తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోస ం అహర్నిశలు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి మా సాన్ పల్లి రాజు అన్నారు.శనివా రం మండల కేంద్రం రాయపోల్ లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రా మ ప్రజలు ప్రతి ఒక్కరు తనకు సహా య, సహకారాలు అందించి గ్రామ సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామం లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తాన న్నారు.గ్రామ అభివృద్దె లక్ష్యంగా పనిచేస్తానని రాయపోల్ గ్రామ ప్రజలు అంద రూ తమ అమూల్యమైన ఓటు వేసి సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాన న్నారు. ఈనెల 11న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో హ్యాండ్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.



## తెలంగాణ రాష్ట్ర హోం గార్డ్స్ 63వ రైజింగ్ డే సందర్భంగా..

**వికారాబాద్, డిసెంబర్,06(సమయం న్యూస్) :** వికారాబా ద్ జిల్లా ఎస్పీ స్నే హ మెహ్రా (ఐ పీఎస్) చేతుల మీదుగా, తెలంగాణ రాష్ట్ర హోం గార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాం ద్ పాషా క్రమశిక్షణతో విధులు నిర్వహించినం దుకు అభినం ద న ప్రశం సా పత్రా న్ని అంద కోవడం జరిగింది.

## దౌల్తాబాద్ మండలంలో సీఐ ఎన్. శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యం లో పోలీసుల మరియు ప్రత్యేక బలాగాల ఫ్లాగ్ మార్చ్



**దౌల్తాబాద్ మండలం, డిసెంబర్,06(సమయం న్యూస్) :** త్వరలో గ్రామపం చాయతీ ఎన్ని కలు ఉన్నందున వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలములో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకి లోను కాకుండా ఉండడానికి మరియు భయాందోళనకు గురి కాకుండా ఉండడానికి, ప్రజలు ప్రశాంత టి వాతావరణంలో ఎన్నికలలో పాల్గొనడానికి మేము ఉన్నాము అని ప్రజలకు భరోసా ఇవ్వడానికి పోలీసు వారి తరపున కొడంగల్ సీఐ ఎన్. శ్రీధర్ రెడ్డి, కొడంగల్ ఎస్సై సత్యనారాయణ మరియు స్థానిక దౌల్తాబాద్ ఎస్సై బి రాజ్ కుమార్ మరియు ప్రత్యేక బలాగాల ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండల కేంద్రం బిచ్చల గ్రామములో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.

## నామినేషన్ కేంద్రాల పరిశీలన చేసిన జెనరల్ అబ్జెవేర్వర్.



**నిర్మల్ డిసెంబర్6( సమయం న్యూస్). :** గ్రామ పంచాయతీ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శ్రీమతి ఆయిషా మస్రత్ ఖానం శనివారం ఫేజ్%-% మండలాల్లోని నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె తానూర్ మండలంలోని జీపీ క్లస్టర్ బెల్టరోడా, భైంసా మండలంలోని జీపీ క్లస్టర్ దేగామ్, అలాగే ముధోల్ మండలంలోని జీపీ క్లస్టర్ తరోడాలో నామినేషన్ తదుపరి ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్శనలో సంబంధిత ఎంపీడీఓ లు,ఎంపీఓలు పాల్గొన్నారు.

## కొత్తూరు గ్రామములో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన- అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**బొంరస్ పేట మండలం, డిసెంబర్,06(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ బొంరాస్ పేట్ మండలం కొత్తూరు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా సెంటర్ కి వచ్చిన దాన్యమును వెంటనే రైతుల నుంచి కొనుగోలు చేసి టాకింగ్ చేసిన విధంగా రైస్ మిల్లులకు వరి ధాన్యం వెంటనే పంపవలసిందిగా సెంట్ ఇన్చార్జిలకు ఆదేశించారు. వరి ధాన్యమును రైతుల నుంచి కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని , రైతుల పండించిన ప్రతి చివరి గింజను కొనుగోలు చేస్తామని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కావలసిన గోనె సంచులను మరియు లారీలను అందుబాటులో ఉంచటం జరిగిందని తెలిపారు. రైతులు కూడా కొనుగోలు కేంద్రాలకు వరి ని తీసుకురావాలని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని జిల్లా యంత్రాంగం అందరు అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ తో పాటు డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్, రైతు లు ఉన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ నుండి నలుగురు సర్పంచులు ఏకగ్రీవం

- గత అభివృద్ధినీ ఆదరించిన ప్రజలకు అండగా నిలబడతా....
- ప్రతిపక్ష పార్టీగా నాలుగు సర్పంచు స్థానాలు సాధించడం ప్రజల ఆశీర్వాదం
- ఇది శుభ పరిణామం
- నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు .



**వనపర్తి జిల్లా డిసెంబర్ 06 (సమయం )**నియోజకవర్గంలోని మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున మేము బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.మా పార్టీకి అండగా నిలిచిన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ నిరంతరం ప్రజల సమస్యల పట్ల స్పందించామని ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీయే మాకు అండ అని నమ్మి నలుగురు సర్పంచులను ఏకగ్రీవం చేశారని ఇదే ఉత్సాహముతో పార్టీ శ్రేణులు కష్టపడి పని చేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి మరియు గత ప్రభుత్వ పథకాలను ప్రజలకు గుర్తు చేసి ప్రజల అభిమానాన్ని సంపాదించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు. మొదటి దశలో బీఆర్ఎస్ పార్టీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లు:

1. కొడవత్ శాంతి (భర్త: కొడవత్ కృష్ణ నాయక్)గ్రామం: కర్నె తండా, మండలం: ఘన్పూర్ రెండోసారి ఏకగ్రీవ విజయం

2కేతావత్ చంద్రమ్మ (భర్త: ముదావత్ పండు) గ్రామం: కోతులకుంట తండా, మండలం: ఘన్పూర్

3.ముదావత్ కవిత (భర్త: ముదావత్ శంకర్)గ్రామం: అముదాలకుంట తండా, మండలం: గోపాలపేట

4. బంగారయ్యగ్రామం: లక్ష్మీదేవిపల్లి, మండలం: గోపాలపేట.

గ్రామీణాభివృద్ధికి బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుని మా అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజల విశ్వాసానికి కట్టుబడి పనిచేస్తాం అని మరొక్కసారి ఏకగ్రీవం చేసిన గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# దళిత మహిళ అభ్యర్థిపై అక్కసు ఎందుకు?

- ఎం.ఎల్. ఎ కక్ష్యపూర్తి రాజకీయాలు మానుకోవాలి.
- మంగమల్లి ఎన్నికలే మీ అసమర్థతకు నిదర్శనం.
- బి.ఆర్.ఎస్ బలపరిచిన కర్రోళ.స్వప్న గెలుపు ఖాయం.
- బి ఆర్ ఎస్ జిల్లా అద్యక్షుడు గట్టు యాదవ్



**గోపాల్ పేట మండల డిసెంబర్ 06 (సమయం)**

మండలం కేంద్రములో జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్,మాజీ మున్సిపల్ ఛైర్మెన్ కరుణశ్రీ,వైస్ ఛైర్మన్ కర్రీస్వామి,సర్పంచ్ అభ్యర్థి స్వప్న మరియు పెద్దింటి.వెంకటేష్ తో కలసి పత్రికా సమావేశంలో మాట్లాడారు. గోపాల్ పేట మండలంలో ఇప్పటికే రెండు గ్రామాల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జీర్ణించుకోలేని ఎం.ఎల్.ఏ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని అన్నారు. మండల కేంద్రములో జనరల్ స్థానంలో దళిత మహిళ కర్రోల.స్వప్న పోటీ చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ దళితులపై చిన్న చూపు చూస్తుందని ఇదేనే దళితులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రేమ అని గట్టు యాదవ్ ప్రశ్నించారు. స్వప్నకి వస్తున్న ఆదరణను తట్టుకోలేక ఆమె భర్త భాస్కర్ ను కుంటి సాకులు చూపుతూ ఉద్యోగం నుండి సస్పెండ్ చేయడమే కాకుండా ఎన్నికలు పూర్తి అయ్యేవరకు గోపాల్ పేటలో ఉండరాదని నిబంధన పెట్టడం ఎం.ఎల్.ఏ చర్యలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఎన్ని ఆటంకాలు సృష్టించిన జనరల్ స్థానంలో దళిత మహిళను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని గోపాల్ పేట ప్రజలకు పిలుపు ఇచ్చారు.

రెండేండ్లు మాయమాటలు చూపి కాలం గడిపినందుకు ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో మేఘారెడ్డికి చుక్కలు చూపుతున్నారని అసహనంతో బి.ఆర్.ఎస్ అభ్యర్థులను వేధించడం,ప్రలోభపెట్టడం చేస్తున్నారని విమర్శించారు.నిజంగా ఎం.ఎల్.ఏ సమర్థుడు అయితే తన సొంత గ్రామములో ఏకగ్రీవం ఎందుకు కాలేదని ప్రశ్నించారు. అభివృద్ధి,అభిమానంతో గెలవాలి కానీ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడితే అంతే ధీటుగా సమాధానం చెబుతామని హెచ్చరించారు. గోపా ల్ పేటలో ఒక షాడో ఎం.ఎల్.ఏ రాజకీయాలు చేస్తున్నారని వారికి తగిన రీతిలో సమాధానం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. సర్పంచ్ అభ్యర్థి స్వప్న మాట్లాడుతూ మాపై ఎం.ఎల్.ఏ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని నా భర్తపై వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు మాజీ వైస్ ఎం.పి.పి చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, గంధం.పరంజ్యోతి,బాల్ చంద్రయ్య,ప్రేమ్ నాథ్ రెడ్డి, ఇమ్రాన్,మ ంద.రాము, అనపటి.రాము,నందిమల్ల.సుబ్బు,తదితరులు ఉన్నారు.

# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం డిసెంబర్ 06( సమయం న్యూస్) :** జిల్లాలో అమలు చేస్తున్న వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యాలు పూర్తిచేయడంలో బ్యాంకర్లు మరింత చురుకుదనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. శనివారం ఐడిఓసీ సమావేశ మందిరంలో డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశంలో ఆయన బ్యాంకర్లు, జిల్లా శాఖాధికారులతో రుణాల పురోగతిని సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్%-%సెప్టెంబర్ మధ్య వివిధ రంగాల్లో రుణాల విడుదల వివరాలు వెల్లడించారు. వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు 3899.28 కోట్ల లక్ష్యానికి గాను 2138.26 కోట్లు, ఎం ఎస్ ఎం ఈ రంగంలో 847.80 కోట్ల లక్ష్యానికి గాను 439.84 కోట్లు, విద్యా రుణాల్లో 6.96 కోట్లు, హౌసింగ్ లోన్లలో 10.84 కోట్లు, ఇతర రంగాల్లో 35.09 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం లక్ష్యాల్లో 53.33 శాతం సాధించినట్లు తెలిపారు.రైతుల రుణ రేన్యూవల్‌పై అవగాహన కల్పించి, వ్యవసాయ శాఖతో కలిసి బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు, లబ్ధిదారులు సకాలంలో బ్యాంకులకు చెల్లించే విధంగా శాఖలు పర్యవేక్షించాలని సూచించారు.జిల్లాలో మునగ సాగు విజయవంతంగా కొనసాగుతుందనీ, ఇప్పుడు రైతుల ఆర్థిక అభివృద్ధికి సమీకృత వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా తీసుకెళ్లే సమయం వచ్చిందని అన్నారు. ప్రత్యేకంగా చేపల పెంపకం యూనిట్ల స్థాపనపై ఆయన వివరించి మాట్లాడుతూఒక్క చేపల పెంపకం యూనిట్ స్థాపనకు సుమారు రూ.4.5 లక్షలు ఖర్చవుతుందని, అందులో చేప పిల్లల కొనుగోలు, ఫీడ్, ట్యాంకులు,షెడ్, ఏరేషన్ పరికరాలు, నిర్వహణ సామగ్రి వంటి అంశాలు ఉంటాయని,ఆధునిక బయోఫ్లాక్ టెక్నాలజీ, పొండ్%-%బేస్డ్ మోడళ్లతో ఈ యూనిట్లు సంవత్సరం పొడవునా ఆదాయం అందిస్తాయని వివరించారు.సరైన పద్ధతుల్లో చేపల పెంపకం చేపడితే ప్రతి 90%-%120 రోజులకు ఒక చక్రం పూర్తవుతూ, రైతులకు గణనీయమైన లాభాలు పొందే అవకాశం ఉందని, పెట్టుబడి కొద్దికాలంలోనే తిరిగి వచ్చే అవకాశముందని తెలిపారు. కౌజు పిట్టల పెంపకంద్వారా నెలకు 10,000 ఆదాయం వస్తుందని, కూరగాయల సాగు వంటి యూనిట్లతో కలిపి చేపల పెంపకం చేస్తే రైతుల నెలవారీ ఆదాయం మరింత పెరగగలదని అన్నారు.పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో చేపల పెంపకం రైతుల జీవన ప్రమాణాలను గణనీయంగా మార్చిన ఉదాహరణలను చూపిస్తూ, మన జిల్లాలో కూడా ఇదే మోడల్ అమలుచేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నచిన్న కారణాలతో రైతుల రుణ దరఖాస్తులను తిరస్కరించడం పట్ల కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధి కోసం రుణాల మంజూరు కీలకమని, అనవసర ఆటంకాలు కలిగిస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు బ్యాంకులు ప్రభుత్వ యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యూనిట్ల స్థాపనకు అనుమతి పొందిన దరఖాస్తులన్నీ మూడు రోజుల్లోగా మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రిజర్వ్ బ్యాంక్ అధికారి గౌతమి, ఎల్ డి ఎం రామిరెడ్డి, మెప్మా పీడీ రాజేష్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, అన్ని బ్యాంక్ ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరీస్ పట్టేసిన టీమిండియా..!

## శతక్కొట్టిన జైస్వాల్.. సఫారీలను చిత్తుగా ఓడించి ప్రతీకారం




టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంది. మూడో వన్డేలో దక్షిణాఫ్రికాను చిత్తుగా ఓడించి 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది. వైజాగ్ గడ్డపై ఓపెనర్ యశస్వీ జైస్వాల్(116 నాటౌట్) అజేయ శతకంతో కదంతొక్కగా.. రోహిత్ శర్మ(75), విరాట్ కోహ్లీ(65 నాటౌట్) మరో క్లాస్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. ప్రత్యర్థి నిర్దేశించిన 271 పరుగుల ఛేదనలో టాపార్డర్ దంచేయడంతో టీమిండియా 9 వికెట్లతో సఫారీలను మట్టికరిపించింది.

ఛాంపియన్స్ ట్రోఫీ విజేత టీమిండియా స్వదేశంలో తొలి వన్డే సిరీస్ పట్టేసింది. టెస్ట్ సిరీస్‌లో దక్షిణాఫ్రికా చేతిలో క్లీన్‌స్వీప్ అయిన భారత జట్టు వన్డే సిరీస్‌లో తడాఖా చూపించింది. సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే వైజాగ్ వన్డేలో అత్యుత్తమ ఆటతో సఫారీలకు చెక్ పెట్టింది రాహుల్ సేన. ఈ ఫార్మాట్లో శతకంతో మెరిసిన యశస్వీ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికవ్వగా.. రెండు సెంచరీలు, ఒక ఫిఫ్టీ బాదిన కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు.

రెండేళ్ల క్రితం వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ తర్వాత తొలిసారి టాస్ గెలిచిన భారత్.. బౌలింగ్ ఎంచుకుని ప్రత్యర్థిని 270కే కట్టడి చేసింది. అనంతరం ఛేదనలో ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(116 నాటౌట్), రోహిత్ శర్మ(75) పవర్ ప్లేలో వికెట్ పడకుండా ఆడారు. యశస్వీ కాస్త ఆచితూచి ఆడగా.. రోహిత్ తనదైన పుల్‌షాట్లతో రెచ్చిపోయాడు. ఈ ద్వయం.. తొలి వికెట్‌కు శతక భాగస్వామ్యంతో టీమిండియాను గెలుపు దిశగా నడిపింది. అయితే.. 61వ హాఫ్ సెంచరీ తర్వాత శతకానికి చేరువైన హిట్‌మ్యాన్‌ను మహరాజ్ వెనక్కి పంపాడు. దాంతో.. తొలి వికెట్ పార్ట్‌నర్‌షిప్ 155 పరుగులకు తెరపడింది.

**కోహ్లీ విధ్వంసం..**


పవర్ ప్లే తర్వాత దంచేసిన రోహిత్ ఔటయ్యేసరికి భారత్ స్కోర్.. 155. అప్పటికి మ్యాచ్ టీమిండియా చేతుల్లోనే ఉంది. అనంతరం క్రీజులోకి వచ్చిన శతకాల వీరుడు విరాట్ కోహ్లీ(65 నాటౌట్) తనదైన స్టయిల్లో చెలరేగాడు. యాన్సెన్ ఓవర్లో బౌండరీతో తన విధ్వంసానికి తెరతీసిన విరాట్.. బాష్‌కు చుక్కలు చూపిస్తూ 34 ఓవర్లో 4, 6 బాదాడు. కాసేపటికే సింగిల్‌తో యశస్వీ వన్డేల్లో తొలి సెంచరీ సంబురాలు చేసుకున్నాడు. ఆ తర్వాత గేర్ మార్చిన కోహ్లీ ఫోర్లతో హోరెత్తించాడు. పవర్ ప్లేలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన బార్ట్‌మన్‌ను టార్గెట్ చేసిన రన్ మెషీన్ అతడి ఓవర్లో బౌండరీతో 76వ అర్ధ శతకం సాధించాడు. ఆ తర్వాత బంతిని సిక్సర్‌గా మలిచిన అతడు.. ఎంగిడి వేసిన 40 వ ఓవర్లో మూడు ఫోర్లతో మ్యాచ్‌ను ముగించాడు. విరాట్, యశస్వీ అజేయంగా నిలవగా 9 వికెట్లతో సఫారీలను ఓడించిన టీమిండియా.. 2-1తో సిరీస్‌ను



సొంతం చేసుకుంది.

**ప్రసిధ్, కుల్దీప్ షో**

రాయ్‌పూర్ వన్డేలో తేలిపోయిన భారత బౌలర్లు వైజాగ్‌లో చెలరేగారు. సిరీస్ విజేతను నిర్ణయించే ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా హిట్టర్ల జోరుకు కళ్లెం వేశారు. ప్రసిధ్ కృష్ణ(4-66) టాపార్డర్‌ను దెబ్బకొట్టగా.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(4-41) మిడిలార్డర్‌ను పడగొట్టి సఫారీలకు షాకిచ్చాడు. ఒకే ఓవర్లో డేంజరస్ డెవాల్డ్ బ్రెవిస్(29), మార్కో యాన్సెన్(17)లను ఔట్ చేసి భారీ స్కోర్ ఆశలపై నీళ్లు చల్లాడు కుల్దీప్. ఓపెనర్ క్వింటన్ డికాక్(106) సెంచరీతో కదంతొక్కగా.. కెప్టెన్ తెంబా బవుమా(48) రాణించగా ప్రొటీస్ టీమ్ 270కి ఆలౌటయ్యింది.



## ఆర్సీబీ కొనుగోలు రేసులో అమెరికన్ బిలియనీర్!

ఐపీఎల్‌లో అత్యంత ఆదరణ కలిగిన ఫ్రాంచైజీల్లో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వేలానికి సిద్ధమైంది. ప్రస్తుత యజమాని డయాజియో సంస్థ ఈ ఫ్రాంచైజీని విక్రయించాలని నిర్ణయించింది. ఇక ఈ ఫ్రాంచైజీని సొంతం చేసుకోడానికి పలువురు ఆసక్తి చూపుతున్నారు. ఈ రేసులో అమెరికాకు చెందిన టెక్ బిలియనీర్ సంజయ్ గోవిల్ ముందున్నారు. ఈ విక్రయ ప్రక్రియను 2026 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రముఖ మద్యం తయారీ సంస్థ డయాజియో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు తెలియజేసింది. సంజయ్ గోవిల్ ఇప్పటికే క్రీడా రంగంలో, ముఖ్యంగా క్రికెట్‌లో అనుభవం ఉన్న వ్యక్తి. ఇంగ్లండ్‌లో జరిగే 'ది హండ్రెడ్' లీగ్‌లోని వెల్ష్ ÷ర్ ఫ్రాంచైజీకి, అమెరికా మేజర్ లీగ్ క్రికెట్‌లోని వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుకు ఆయన సహ యజమానిగా ఉన్నారు. క్రికెట్ ఫ్రాంచైజీలలో పెట్టుబడులు పెట్టి, వాటిని విజయవంతంగా నడపడంలో ఆయనకు మంచి పేరుంది. ఇప్పుడు ఆయన బృందం ఆర్సీబీని సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. తాజా నివేదికల ప్రకారం, ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ దాదాపు 2 బిలియన్ డాలర్లు అంటే..సుమారు రూ.16,800 కోట్లు ఉంటుందని అంచనా. విరాట్ కోహ్లీ, ÷-లగెన్ మ్యాక్స్‌వెల్ వంటి స్టార్ ఆటగాళ్ల కారణంగా ఆర్సీబీకి విపరీతమైన అభిమానులు, బ్రాండ్ విలువ ఉన్నాయి. ఈ ఏడాదే తొలిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలిచిన ఆర్సీబీ ఫ్యాన్ ఫాలోయింగ్ ను మరింత పెంచుకుంది. ఈ విక్రయ ప్రక్రియలో భారతీయ సంస్థలతో పాటు విదేశీ-యులు కూడా పాల్గొనడం ఐపీఎల్ అంతర్జాతీయ ఆదరణకు నిదర్శనంగా నిలుస్తోంది.

## స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం ఎక్కడ?



భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉంది. అయితే, స్మృతి మంధానా తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ గురించి చర్చలు జరిగాయి. ఈ మొత్తం వ్యవహారం తర్వాత స్మృతి మంధాన సోషల్ మీడియాలో మొదటి పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ పెళ్లి లేదా పెళ్లి తేదీకి సంబంధించినది కాదు, టూత్‌పేస్ట్ బ్రాండ్ కోసం చేసిన ప్రమోషనల్ వీడియో. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం లేదని కామెంట్స్ చేస్తున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వివాహం నవంబర్ 23న జరగాల్సి ఉంది. అయితే, స్మృతి మంధానా తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో పలాష్ ముచ్చల్ గురించి చర్చలు జరిగాయి. ఈ మొత్తం వ్యవహారం తర్వాత స్మృతి మంధాన సోషల్ మీడియాలో మొదటి పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ పెళ్లి లేదా పెళ్లి తేదీకి సంబంధించినది కాదు, టూత్‌పేస్ట్ బ్రాండ్ కోసం చేసిన ప్రమోషనల్ వీడియో. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు స్మృతి చేతి వేలికి నిశ్చితార్థపు ఉంగరం లేదని కామెంట్స్ చేస్తున్నారు. భారత మహిళా క్రికెట్ జట్టు వన్డే ప్రపంచకప్‌లో విజయం సాధించింది. దక్షిణాఫ్రికాను ఓడించి భారత మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించింది. ఆ విజయానికి సంబంధించి స్మృతి పోస్ట్ చేసిన వీడియోలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. డిసెంబర్ 21 నుంచి డిసెంబర్ 30 వరకు భారత మహిళా క్రికెట్ జట్టు, శ్రీలంక మహిళా క్రికెట్ జట్టు మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో స్మృతి మంధాన టీమ్ ఇండియా తరపున ఆడనుంది. ఆ తర్వాత జనవరిలో డబ్ల్యూపీఎల్ ప్రారంభం కానుంది. ఇందులో స్మృతి మంధాన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు నాయకత్వం వహిస్తుంది.

## ఇండిగో తప్పిదంతో బీసీసీకి చిక్కులు

దేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో ఇప్పటివరకు 1000 కంటే ఎక్కువ విమానాలను రద్దు చేసింది. దీని కారణంగా దేశవ్యాప్తంగా వివిధ విమానాశ్రయాల్లో ప్రయాణికులు చిక్కుకుపోయారు. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేశంలోని ప్రతి విమానాశ్రయంలో ప్రయాణికుల ఆగ్రహం కనిపిస్తోంది. ఈ సంక్షోభంలోకి ఇప్పుడు భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా చిక్కుకుంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ మ్యాచ్‌లు ఇండోర్‌లో ఆడాల్సి ఉంది. అయితే ఇండిగో విమానయాన సంక్షోభం, ప్రయాణ సమస్యల కారణంగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి మొత్తం వేదికను మార్చడానికి కఠినమైన నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. హోల్కర్ క్రికెట్ స్టేడియం, ఎమరాల్డ్ హైస్కూల్ మైదానంలో జరగాల్సిన ఈ మ్యాచ్‌లు ఇప్పుడు పూర్తిగా పూణెళికు మార్చారు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ చివరి 12 మ్యాచ్‌లు, సూపర్ లీగ్, ÷నైల్ మ్యాచ్ డిసెంబర్ 12 నుంచి 18 వరకు ఇండోర్‌లో జరగాల్సి ఉంది. కానీ ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం ఏర్పడటంతో ప్రయాణ వ్యవస్థ దెబ్బతింది. మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ రోహిత్ పండిట్ ఈ పరిస్థితిని ముందే తెలియజేశారు. ఆ తర్వాత అన్ని స్మాట్ మ్యాచ్‌లను పూణెళికు మార్చాలని నిర్ణయించింది. ఈ మార్పు కారణంగా జట్లు, సహాయక సిబ్బంది. అధికారులకు కొత్త ప్రయాణ ప్రణాళికను రూపొందించాల్సి ఉంటుంది. అయితే, వేదిక లభ్యత, ప్రయాణంలో తక్కువ అడ్డంకులు ఉన్నందున పూణెళి అత్యంత అనుకూలమైన ఎంపికగా మారింది. వేదిక మారిన తర్వాత అనేక లాజిస్టిక్ సమస్యలను ఎదుర్కొంటోంది. అహ్మదాబాద్, కోల్‌కతా, లక్నో, హైదరాబాద్ వంటి నాలుగు గ్రూప్-స్టేజ్ నగరాల నుంచి ఆటగాళ్ళు, కోచ్‌లు, అంపైర్లు, అధికారులను పూణెళికు తీసుకురావాలి. అదే సమయంలో, దేశంలో ఇతర దేశీయ పోటీలు కూడా జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో మహిళల అండర్-23 టీ20 ట్రోఫీ, పురుషుల అండర్-19 కూచ్ బిహార్ ట్రోఫీ. ఈ పోటీల కోసం జట్లు, అధికారుల నిరంతర ప్రయాణం అవసరం. ఇండిగో సంక్షోభం కొనసాగితే, ఎనిమిది జట్లతోపాటు అంపైర్లు, అధికారులను సకాలంలో పూణెళికు చేర్చడం ఒక పెద్ద సవాలుగా మారుతుంది. ఈ ప్రయాణ సంక్షోభాన్ని ఎలా నిర్వహిస్తుందో ఇప్పుడు అందరి దృష్టి. చాలా తక్కువ సమయంలో అన్ని జట్లను సురక్షితంగా, సులభంగా , ప్రణాళికాబద్ధంగా పూణెళికు తరలించడం బోర్డుకు పెద్ద పరీక్షగా ఉంటుంది. రాబోయే కొన్ని రోజులు భారతీయ దేశీయ క్రికెట్‌కు అతిపెద్ద పరీక్షగా మారవచ్చు.




## పీఎస్కే, ఆర్సీబీ, ముంబైని వెనక్కి నెట్టిన పంజాబ్ కింగ్స్!



ఏడాది(2025) నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేసిన అంశాల జాబితాను గూగుల్ ప్రకటించింది. క్రీడా జట్ల విభాగంలో ఐపీఎల్ నుంచి పంజాబ్ కింగ్స్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన ఆర్సీబీ కంటే.. పంజాబ్ కింగ్స్ గురించే నెటిజన్లు అత్యధికంగా సెర్చ్ చేశారు. అత్యధిక టైటిళ్లు గెలిచిన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ కూడా ఈ లిస్ట్‌లో వెనకబడ్డాయి. మొత్తం నాలుగు ఐపీఎల్ జట్లు టాప్ 10లో చోటు దక్కించుకున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ ఆర్సీబీకి బాగా కలిసొచ్చింది. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్సీబీ విజేతగా నిలిచింది. ÷నైల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్సీబీ తొలిసారి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడింది. అయినా ఆ జట్టు టాప్ సెర్చ్‌లో లేదు. విరాట్ కోహ్లీ, ధోనీ, రోహిత్ శర్మ వంటి బిగ్ స్టార్స్ ఉన్నప్పటికీ.. ఆర్సీబీ, సీఎస్కే, ముంబై ఇండియన్స్ అత్యధికంగా సెర్చ్ చేసిన జట్లలో టాప్-3లో లేకపోవడం అభిమానులు ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మూడు స్టార్ టీమ్స్‌ను వెనక్కునెట్టి పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ అగ్రస్థానంలో నిలిచాయి. అత్యధికంగా సెర్చ్ చేసిన ఐపీఎల్ టీమ్స్‌లో ఈ రెండు జట్లు టాప్‌లో నిలిచాయి. ఐపీఎల్ అరంగేట్రం నుంచి ఉన్న పంజాబ్ కింగ్స్ ఇప్పటి వరకు ఒక్క టైటిల్ గెలవలేదు. కానీ ఈసారి అద్భుత ప్రదర్శనతో నెటిజన్లు దృష్టిని ఆకర్షించింది. అత్యధికంగా సెర్చ్ చేసిన క్రీడా టీమ్స్ జాబితాలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ నాలుగు, ఐదో స్థానంలో నిలిచాయి. 2008 నుంచి ఆడుతున్నా ఒక్క ట్రోఫీ కూడా గెలవని ఈ జట్లు నెటిజన్ల దృష్టిని ఆకర్షించాయి. గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ 6, 7 స్థానంలో నిలవగా.. ఫుట్‌బాల్ క్లబ్ పారిస్ సెయింట్ జెర్మైన్ టీమ్ టాప్‌లో నిలవగా.. పోర్చుగీస్ ఫుట్‌బాల్ టీమ్ ఎస్ఎల్ బెంఫికా రెండో స్థానంలో నిలిచింది.

# ఆంధ్ర కింగ్ తాలుకా కలెక్షన్స్ జోరు



బాక్స్ ఆఫీస్ దగ్గర లాస్ట్ వీక్ లో మంచి అంచనాల నడుమ రిలీజ్ అయిన ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటించిన ఆంధ్ర కింగ్ తాలుకా సినిమా మంచి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా అన్ని చోట్లా జోరు చూపెడుతుంది అనుకున్నా%%% కూడా ఓవరాల్ గా ఆ రేంజ్ లో బాక్స్ ఆఫీస్ దగ్గర ఇంపాక్ట్ ని ఏమి చూపించలేక పోతున్న సినిమా మొదటి వీక్ ని ఎలాగోలా కంప్లీట్ చేసుకోగా రెండో వీక్ లో అడుగు పెట్టిన సినిమా మరింతగా డ్రాప్స్ ను అయితే కొనసాగిస్తూ ఉందని చెప్పాలి ఇప్పుడు.ఓవరాల్ గా 8వ రోజున 6 వేలకు పైగా టికెట్ సేల్స్ ను మాత్రమే సొంతం చేసుకున్న సినిమా తెలుగు రాష్ట్రలలో 25 లక్షల రేంజ్ లో షేర్ ని సొంతం చేసుకోగా వరల్డ్ వైడ్ గా 30 లక్షలకు పైగా షేర్ ని 60 లక్షలకు పైగా గ్రాస్ మార్క్ ని సొంతం చేసుకోగా%%% మొత్తం మీద సినిమా 28 కోట్ల రేంజ్ లో వాల్యూ బ్రేక్ ఈవెన్ టార్గెట్ తో బరిలోకి దిగగా ఇప్పటి వరకు సాధించిన కలెక్షన్స్ కాకుండా ఇంకా 13.54 కోట్ల రేంజ్ లో షేర్ ని అందుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక ఈ వీకెండ్ లో సినిమా ఎలాంటి కలెక్షన్స్ ని అందుకుంటుందో చూడాలి.

## ధనుష్ 100 కోట్ల మార్క్



బాక్స్ ఆఫీస్ దగ్గర హిందీలో చాలా టైం తర్వాత మంచి బజ్ తో వచ్చిన కోలివుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన హిందీ సినిమా తేరే ఇష్క్ మే సినిమా డీసెంట్ రివ్యూలను సొంతం చేసుకోగా కలెక్షన్స్ పరంగా సినిమా మంచి జోరుని చూపెడుతూ ఉండగా సినిమా ఓవరాల్ గా వర్కింగ్ డేస్ లో కూడా మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండగా 5 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 69.35 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకోగా 6వ రోజున వర్కింగ్ డే లో మరోసారి ఎక్స్ లెంట్ గా హోల్డ్ ని చూపించిన సినిమా...6.89 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ మార్క్ ని సొంతం చేసుకుంది. ఇక టోటల్ గా 6 డేస్ కంప్లీట్ అయ్యే టైంకి సినిమా 76.24 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా డబ్ వర్షన్స్ తో కలిపి సినిమా 79.75 కోట్ల రేంజ్ లో నెట్ కలెక్షన్స్ ని అందుకోగా%%%ఇండియాలో గ్రాస్ 93 కోట్ల రేంజ్ లో సొంతం చేసుకుంది. ఇక సినిమా ఓవర్సీస్ లో 1 మిలియన్ రేంజ్ లో వసూళ్ళని అందుకోగా ఓవరాల్ గా వరల్డ్ వైడ్ గా ఇప్పుడు 6 రోజుల్లో సాధించిన కలెక్షన్స్ తో 100 కోట్ల మార్క్ ని దాటేసి మాస్ రచ్చ చేయడం విశేషం.ధనుష్ కెరీర్ లో హిందీ లో ఇవి సెన్సేషనల్ కలెక్షన్స్ అని చెప్పాలి. ఓవరాల్ గా ఎక్స్ లెంట్ కలెక్షన్స్ తో కుమ్మేస్తున్న సినిమా హిందీ లో లాంగ్ రన్ లో 100 కోట్ల నెట్ కలెక్షన్స్ మార్క్ వైపు పరుగులు పెడుతూ ఉండటం విశేషం అని చెప్పాలి.ఇక సినిమా 7వ రోజున మరోసారి మంచి ట్రెండ్ ను చూపెడుతూ ఉండటంతో మరోసారి 6 కోట్ల రేంజ్ కి అటూ ఇటూగా నెట్ కలెక్షన్స్ ని అందుకునే అవకాశం ఉండగా లాంగ్ రన్ లో సినిమా ఏ రేంజ్ లో మాస్ రచ్చ చేస్తుందో చూడాలి ఇప్పుడు.



## గ్లామర్ తో కట్టిపడేస్తున్న మానుషి చిల్లర్!

మానుషి చిల్లర్..ఈ పేరు చెబితే తెలుగు ప్రేక్షకులకు ఎక్కువగా తెలియ ↵కపోయినప్పటికీ వరుణ్ తేజ్ నటించిన ఆపరేషన్ వాలెంటైన్ మూవీ హీ ↵రోయిన్ అంటే అందరికీ ఇట్టే గుర్తుకొస్తుంది. మానుషి చిల్లర్ తెలుగుల ో చేసింది ఒక్క సినిమానే అయినప్పటికీ తన అందాలతో ఎంతోమందిని ఆకట్టుకుంది. అయితే అలాంటి ఈ బ్యూటీ తాజాగా ఓ అవార్డ్స్ ఫంక్షన్ లో మెరిసింది. తాజాగా బాలీవుడ్ హంగామా అవార్డ్స్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ఈ అవార్డ్స్ ఈవెంట్ కి ఎంతోమంది తారలు పాల్గొని ఈవెంట్ ని సక్సెస్ చేశారు.

ఎంతోమంది సెలెబ్రిటీలకు బాలీవుడ్ హంగామా అవార్డ్స్ వరించాయి. అలా ఈ అవార్డ్స్ ఈవెంట్ లో మానుషి చిల్లర్ తన అందంతో అందరిని కట్టిపడేసింది.. మానుషి చిల్లర్ బాలీవుడ్ హంగామా అవార్డ్స్ ఈవెంట్ లో చాలా స్టైలిష్ గా కనిపించడంతోపాటు తాను వేసుకునే డ్రెస్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. మానుషి చిల్లర్ వేసుకున్న డ్రెస్ తో ఆమె అందం మరింత పెరిగింది. ముత్యాలు,చంకీలు, రత్నాలు పొదిగిన డ్రెస్ లా ఉండే ఈ డ్రెస్ లో మానుషి చిల్లర్ తళుక్కున మెరుస్తోంది. ముఖ్యంగా ఇప్పటి వరకు ఇలాంటి డ్రెస్ లో ఏ సెలబ్రిటీ కనిపించకపోయేసరికి అవార్డ్స్ ఈవెంట్ కి హాజరైన అందరి చూపు మానుషి చిల్లర్ డ్రెస్ మీదే పడింది. దీంతో ఒక్కసారిగా ఈ బ్యూటీ అవార్డ్స్ ఫంక్షన్లో వైరల్ గా మారింది.

# థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం



టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన అంశం అఖండ 2 విడుదల వాయిదా. మరికొన్ని గంటల్లో సినిమా థియేటర్లలోకి విడుదల కాబోతుండగా వాయిదా పడటం అందరికీ షాక్ ఇచ్చింది. నందమూరి అభిమానులు దీనిపై తీవ్రమైన అసంతృప్తిని సోషల్ మీడియాలో వ్యక్తం చేస్తున్నారు. 'ఇంత పెద్ద ప్రాజెక్ట్.. ఇంత పెద్ద స్టార్ హీరో సినిమా.. ఎలాంటి ప్లానింగ్ లేకుండా ఇలాంటి తప్పులు ఎలా జరుగుతాయి?'అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో అఖండ 2 నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ కీలక ప్రకటన చేసింది. బాలకృష్ణ–బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందిన భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'అఖండ తాండవం' కోసం తెలుగు ప్రేక్షకులతో పాటు నార్త్ ఇండియా ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా, ఆది పినిశెట్టి విలన్‌గా నటించిన ఈ సినిమా డిసెంబర్ 4న ప్రీమియర్ షోలతో ప్రారంభమై, డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కావాల్సింది. అయితే విడుదలకు కొన్ని గంటల ముందు అనుకోని పరిణామాలు చోటుచేసుకోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అభిమానుల అంచనాలు, థియేటర్లలో ఏర్పాట్లు, బుకింగ్స్ అన్ని సిద్ధంగా ఉన్నా చివరి నిమిషంలో రిలీజ్‌పై సందిగ్ధత నెలకొనడంతో అందరూ నిరాశ చెందారు. అఖండ 2 తాండవం నిర్మించిన 14 రీల్స్ ప్లస్ సంస్థకు, హీరోస్ ఇంటర్నేషనల్ అనే సంస్థకు మధ్య ఉన్న పాత ఆర్థిక ఒప్పందాలు ప్రధాన వివాదంగా మారాయి. ఈ ఫైనాన్షియల్ అగ్రిమెంట్లపై తొలుత అంతర్గత చర్చలు జరిగినా, వివాదం పరిష్కారం కాకపోవడంతో హీరోస్ ఇంటర్నేషనల్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దాంతో కోర్టు సినిమా విడుదలపై స్టే విధించగా, ఇప్పటికే సిద్ధమైన దేశవ్యాప్తంగా ఉన్న షోలు, ఓవర్సీస్ స్క్రీనింగ్స్ అన్నీ నిలిచిపోయాయి. ఇండస్ట్రీ పరంగా, ప్రేక్షకులపరంగా ఇది చాలా అరుదుగా జరిగే పరిస్థితి. ముఖ్యంగా బాలకృష్ణలాంటి అగ్ర హీరో సినిమా పూర్తి స్థాయిలో ఆగిపోవడం ఇండస్ట్రీలో పెద్ద చర్చగా మారింది. అఖండ 2 విడుదలపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ ఓ కీలక ప్రకటనను విడుదల చేసింది. 'అఖండ 2ని థియేటర్లకు తీసుకురావడానికి మా వంతు ప్రయత్నం చేశాం. కానీ కొన్నిసార్లు ఊహించని పరిస్థితులు ఎదురవుతాయి. అందువల్ల సినిమా ఈరోజు విడుదల చేయడం సాధ్యం కాలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు క్షమాపణలు తెలియజేస్తున్నాం. ఈ పరిస్థితుల్లో కూడా మాకు తోడుగా నిలిచిన బాలకృష్ణ గారికి, దర్శకుడు బోయపాటి శ్రీనుకు కృతజ్ఞతలు. అఖండ 2 ఎప్పుడెప్పుడు వచ్చినా బ్లాక్‌బస్టర్ అవడం ఖాయం. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాం" అని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో అఖండ 2 మేకర్స్ సోషల్ మీడియాలో ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన రావడంతో అభిమానుల్లో మరోసారి కన్ఫ్యూజన్ మొదలైంది. ఈ పరిణామాలతో బాలయ్య అభిమానుల్లో తీవ్ర అసహనం నెలకొంది. సినిమా విడుదల వాయిదా పడటంతో వారికి తీవ్ర నిరాశను కలిగించింది. సోషల్ మీడియాలో నిర్మాతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు అందరి దృష్టి కొత్త రిలీజ్ డేట్‌పై ఉంది. అఖండ 2 ఇప్పటికే ఎన్నోసారి వాయిదా పడటంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. అఖండ 2 సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది? చాలా మంది భావిస్తున్నట్లుగా ఈ సినిమా సంక్రాంతి రేసులోకి తీసుకువస్తారా? లేక మరింత ఆలస్యం చేస్తారా? అన్నది త్వరలోనే తెలుస్తుంది.

## సెట్స్‌లో అడుగుపెట్టిన సమంత.. !!

ఇటీవలే రాజ్ నిడిమోరుతో వివాహ బంధంలో అడుగుపెట్టిన సమంత రూత్ ప్రభు.. పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ అడుగుపెట్టింది. తన బ్యానర్ లో స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాపై ఫోకస్ పెట్టింది. క్రైమ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమాపై అప్పుడే అంచనాలు పెరిగిపోయాయి. ఈ చిత్రానికి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సమంత భర్త రాజ్ నిడిమోరు ఈ సినిమాకి కో–ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నాడు. సమంత రూత్ ప్రభు ఇటీవలే దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 1వ తేదీల తెల్లారుజామున వీరి వివాహం జరిగింది. కొత్త జీవితం ప్రారంభించిన సామ్.. కొన్ని రోజులు సినిమా షూటింగులకు బ్రేక్ తీసుకుంటుందని అభిమానులు భావించారు. అయితే సమంత పెళ్లైన నాలుగు రోజులకే సెట్స్ లో అడుగుపెట్టింది. ఈ విషయాన్ని డైరెక్టర్ నందిని రెడ్డి సోషల్ మీడియాలో వెల్లడించింది. సమంత స్వీయ నిర్మాణంలో ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందిని రెడ్డి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో సామ్ తో పాటుగా గుల్షన్ దేవయ్య, దిగంత్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. దసరా పండక్కి ఈ సినిమాని పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. తాజాగా సామ్ తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయినట్లు నందిని రెడ్డి ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఒక ఫొటోని షేర్ చేసింది. ఇంతకుముందు మహానటి కీర్తి సురేష్ కూడా ఇలానే కాళ్ల పారాణి ఆరకముందే సినిమా పనుల్లో బిజీ అయింది. మోడ్రన్ డ్రెస్సులు, మెడలో పసుపు తాడుతో 'బేబీ జాన్' మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఇప్పుడు సమంత సైతం పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే షూటింగ్ లో అడుగుపెట్టింది. తన బ్యానర్ లో రూపొందుతున్న 'మా ఇంటి బంగారం' సినిమాని వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే టార్గెట్ పెట్టుకున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం సామ్ – గుల్షన్ దేవయ్య పాల్గొనే కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేస్తున్నట్లు సమాచారం. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అనే నిర్మాణ సంస్థ ప్రారంభించి సమంత.. తొలి ప్రయత్నంగా 'శుభం' అనే చిత్రాన్ని నిర్మించింది. ఈ ప్రాజెక్ట్ లో రాజ్ నిడిమోరు కూడా భాగం పంచుకున్నాడు. ఇప్పుడు అదే బ్యానర్ లో ప్రొడక్షన్ నెం.2గా 'మా ఇంటి బంగారం' చిత్రం తెరకెక్కుతోంది. దీనికి రాజ్ కో–ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. 'ఓ బేబి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సమంత, నందినీ రెడ్డి కలిసి చేస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి ఏర్పడింది. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో గ్రిప్పింగ్ యాక్షన్ డ్రామాగా 'మా ఇంటి బంగారం' రూపొందుతోందని ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రానికి సీతా మీనన్, వసంత్ మరిన్‌గంటి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఓం ప్రకాష్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తుండగా.. సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ధర్మేంద్ర కాకరాల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజైన సమంత ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంది.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131